

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 14 నవంబర్ 2025



# లక్ష్య మెజారిటీయే లక్ష్యం..

- కుప్పంలో పండుగలా కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం
- రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కుప్పం నామినేటెడ్ పదవులు
- పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు
- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



4 లో

## అన్న ప్రసాదాల తయారీకి మరింత
# నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

**రైస్ మిల్లర్లతో టీటీడీ అదనపు ఈవో**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని అన్న ప్రసాదాల తయారీకి మరింత నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి రైస్ మిల్లర్లను కోరారు.పద్మావతి విశ్రాంతి గృహంలోని సమావేశ మందిరంలో ఆయన గురువారం రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.

8 లో






4 లో

# 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు చేయండి

జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



# నాయుడుపేటలో బాంబు స్క్వాడ్ తనిఖీలు

పోలీస్ జాగిలం సహాయంతో

ఆయా ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు

2 లో

- సామాన్యుడు కూరగాయలను కొనలేడు తినలేడు..
- నోళ్ళు వెళ్ళబెడుతున్న వినియోగదారులు
- మొంథా తుపాను ప్రభావం అంటున్న రైతులు, వ్యాపారస్తులు
- జిల్లాకు సరుకు రావడంలేదన్న వ్యాపారులు



# ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఉమ్మడి జిల్లాల్లో కూరగాయల ధరలు భారీగా పెరిగాయి, మొథాన్ తుపాను ముగిసిన వెంటనే ఒక్కసారిగా ధరలు పెరగడం విశేషం నిన్న మొన్నటి వరకు ఉల్లిపాయాలు, టమోటా ధరలు తక్కువగా ఉన్నా గత వారం రోజులుగా ఒక్కసారిగా వీటి ధరలు పెరిగాయి. రైతు బజార్ల ధరకు బహిరంగ మార్కెట్లో ధరలు కూడా భారీ వ్యత్యాసం ఉంటోంది. ఉల్లిపాయలు రైతు బజార్లలో కిలో రూ.25కి చేరుకోగా బహిరంగ మార్కెట్లో రూ.35 కి చేరాయి. టమాటో రైతు బజార్లలో కిలో రూ.25 ఉండగా బహిరంగ మార్కెట్లో రూ.40 వరకు అమ్ముతున్నారు. మిగిలిన అన్ని రకాల కూరగాయాలు ధరలు పెరిగాయి. ఆకు కూరల ధరలు గణనీయంగా పెరిగాయి. ఆకు కూరలు కట్ట ఏదైనా రూ.25/- తక్కువ లేదు అంటున్నారు వ్యాపారస్తులు రైతు బజార్లలో కూడా బోర్డులో ఉన్న ధరలు అమలు కావడం లేదు. సంబంధిత అధికారులు ధరలు నిర్ధారించడం లేదు గత వారం రోజుల్లో ఈ ధరలు బాగా పెరిగాయని వినియోగదారులు వాపోతున్నారు.

మిగతా 2లో..

**కూరగాయల ధరలు**

| | |
|---|---|
| వంకాయ | రూ.60/- |
| బెండ | రూ.50/- |
| కాకర | రూ.80/- |
| బీర | రూ.80/- |
| క్యాలీఫ్లవర్ | రూ.30/- |
| క్యాబేజి | రూ.30/- |
| క్యారెట్ | రూ.80, |
| దొండ | రూ.60/- |
| బంగాళదంపలు | రూ.50/- |
| గోరుచిక్కుడు | రూ.60/- |
| దోస | రూ.25/- |
| సొరకాయ | రూ.30/- |
| పొట్ల కాయ | రూ.35/- |
| అరటి | రూ.15/- |
| పెద్దచిక్కుళ్లు | రూ.120/- |
| బీన్స్ | రూ.75/- |
| క్యాప్సికం | రూ.75/- |

# నృత్యం భగవంతుని స్వరూపం



"నృత్య వాహిని" అనే మూడు రోజుల అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి నృత్య మహోత్సవం గురువారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమైంది.

4లో..

శివుని విలయ తాండవం నుంచి జాలువారిన ఓ అద్భుతమే నృత్యం

**వీసీ ఉమ**



## జనసేన పార్టీ నేత అధ్యక్షులు అజయ్ కుమార్ కి స్వాగతం

### - శ్రీకాళహస్తి జనసేన నాయకులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనంనకు విచ్చేసినటువంటి వేములపాటి అజయ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ , ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ, పార్టీ సిద్ధాంతాలు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంచి స్థానం కల్పించేలాగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కృషి చేస్తారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, నాదెండ్ల రాజేష్, నవీన్, భాను ప్రకాష్, చందు, గోపి, యాసిన్ భాష, చెంబెటి జానీ, ముని చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లారీని దొంగిలించిన దొంగ అరెస్ట్.. లారీ స్వాధీనం



లారీని దొంగలించిన వారిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** శ్రీకాళహస్తి టూ టౌన్ పరిధి తొట్టంబేడు మండలం బసవయ్య పాలెం వద్ద కసాగార్డెన్ చర్చ్ పక్కన పార్కింగ్ చేసిన లారీ నంబర్ ఎపి03టిఇ 9833 ను, ఆ లారీ లో క్లీనర్‌గా పనిచేస్తున్న జయచంద్ర అనే వ్యక్తి, డ్రైవర్ ఇంటికి వెళ్లిన సమయంలో, కేబిన్‌లో ఉంచిన తాళాలు దొంగతనం చేసి లారీని అపహరించాడు. ఈ ఘటనపై లారీ యజమాని మధుసూదన్ నాయుడు ఇచ్చిన పిర్యాదు మేరకు, శ్రీకాళహస్తి 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో నాగార్జున రెడ్డి కేసు నమోదు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు, శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి పర్యవేక్షణలో శ్రీకాళహస్తి 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ డి. నాగార్జున రెడ్డి తన సిబ్బందితో కలిసి దర్యాప్తు చేశారు. గురువారం కన్నలి ఎస్టి కాలనీ, తిరుపతి%–%నాయుడుపేట బైపాస్ రోడ్డుపై నిందితుడు జయచంద్ర ను అరెస్ట్ చేసి, కేసులో చోరీ చేసిన లారీని స్వాధీనం చేసుకున్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు గృహాల మంజూరుకు సర్వే..ఎంపీడీవో



**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండలంలోని అర్హులైన లబ్దిదారులకు పీఎంఏవై గ్రామీణ క్రింద పక్కా గృహ ములు మంజూరు చేయుటకు సర్వే నిర్వ హిస్తున్నట్లు యం.పి. డి.ఓ ఏ.పి.ఆర్.కుమార్ తెలిపారు. అనికిర గ్రామపంచాయతీలో యం.పి.డి.ఓ సర్వే పరిశీలించి అర్హులైన వారిని ఇంటి స్థల ధ్రువీకరణ పత్రము, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు అన్నీ సిద్ధంగా ఉంచుకొని సర్వే చేస్తున్న సిబ్బందికి అందించి నట్లయితే పక్కా గృహములు మంజూరు చేయుటకు వీలు పడుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వనిత, సచివాల సిబ్బంది ప్రజా ప్రతినిధులు సర్పంచ్ మునెమ్మ శంకర్ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు మునిరత్నం పాల్గొన్నారు.

## బిజెపి తీర్థం పుచ్చుకున్న సురేష్ వర్మ



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం ఉడమలకుడితి గ్రామ మాజీ సర్పంచ్, రాష్ట్ర రైతు కార్యదర్శి సురేష్ వర్మ బుధవారం తిరుపతిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిద రాజు సమక్షంలో బీజేపీ కండువా వేసుకున్నారు. ఈ నేపథ్యంలో సురేష్ వర్మ బీజేపీలో చేరడం, గంగాధరా నెల్లూరు నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ వర్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అంటేనే అభివృద్ధి అంటేనే మోడీ అని ఆయన చేస్తున్న అభివృద్ధి, చూసి బిజెపి పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. బిజెపి పార్టీకి , అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో బిజెపిని ఒక బలమైన పార్టీగా తయారు చేస్తానని తెలిపారు.

## నాయుడుపేటలో బాంబు స్క్వాడ్ తనిఖీలు

### - స్టేషన్, బస్టాండ్ ప్రాంతాలలో భద్రతా చర్యలను పటిష్టం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సిల్లీలో ఇటీవల సంభవించిన బాంబు పేలుడు సంఘటన నేపథ్యంలో, నాయుడుపేట పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాలలో భద్రతా చర్యలను పటిష్టం చేశారు. ఈ క్రమంలో, బాంబ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తమై విస్తృత తనిఖీలను చేపట్టాయి. పేలుడు పదార్థాలను గుర్తించడంలో ప్రత్యేక శిక్షణ పొందిన 'గిరి' అనే పోలీస్ జాగిలం సహాయంతో ఆయా ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తుల వివరాలను సేకరించారు. అంతేకాకుండా, వారి వద్ద ఉన్న లగేజిలను, బ్యాగులను ఇతర వస్తువులను జాగ్రత్తగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో నాయుడుపేట ఎస్సై ఆదిలక్ష్మి, పి ఎస్ ఐ భాను ప్రసన్న, పోలీస్ సిబ్బంది, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

## ఏనుగు దాడిలో రైతు మృతి



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని కూర్మనుపల్లి వద్ద ఏనుగు దాడిలో రైతు మృతి చెందిన సంఘటన గురు వారం చోటు చేసుకుంది. కోరుమాను పల్లి గ్రామానికి చెందిన కిట్టప్ప (70) సమీపంలోని పంట పొలం వద్ద రాగి పంటకు కాపలా పడుకునేవాడు. ఇదే విధంగా బుధవారం సైతం పొలం వద్ద గుడిసెలో పడుకున్నాడు. తమిళనాడు నుంచి వచ్చిన ఒంటరి ఏనుగు గురువారం కిట్టప్ప గుడిసెను తన బలమైన పాదాలతో తొక్కి నుజ్జు నుజ్జు చేసింది. ఈ దాడిలో గుడిసెలో ఉన్న కిట్టప్ప దుర్మరణం పాలయ్యారు.ఉదయం కుటుంబ సభ్యులు వెళ్లి చూసే సరికి కిట్టప్ప మృతి చెంది ఉన్నారు. కుటుంబ సభ్యులు ఆర్తనాధాలతో విషయం అటవీ శాఖ అధికారులకు పాకింది. ఉదయాన్నే సంఘటన స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

## ఆకాశాన్నంటుతున్న

# కూరగాయల ధరలు

మొదటిపేజీ తరువాయి

ప్రధానంగా వంకాయ, బెండ, దొండ, క్యారెట్ తదితర రకాలకు గత రెండు నెలల్లో ఉన్న ధర రెట్టింపు అయింది. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో టమాటో ధరలు ఇదివరకు బాగా రేటు తగ్గిపోయి కొనే నాథుడు లేక రైతులు అల్లాడుతుం డగా ఇప్పుడు మార్కెట్లోకి వచ్చిన సరుకు ధరలు బాగా పెరిగాయని వినియోగదా రులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా మార్కెట్ కు సరుకు రావడం తగ్గడంతో వ్యాపారులు ధరలు పెంచారు. మొథాన్ తుపానకు కూరగాయాల తోటలు బాగా దెబ్బతియ్యడంతో ఇతర ప్రదేశాల నుంచి సరుకు రావడం తగ్గింది. అలాగే కర్నూలు జిల్లా నుంచి ఉల్లిపాయాలు రావడం కూడా తగ్గడం వల్ల స్థానిక మార్కెట్లో వ్యాపారులు అంతా సిండికేట్ అయి ధరలు పెంచారని రిటైలర్లు చెబుతున్నారు. ఇతర జిల్లా ల నుంచి రావాల్సిన వివిధ రకాల రావడం ఆగిపోవడం వల్ల ఇతర రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణ, తమిళనాడు నుంచి తీసుకురావడం వల్ల ధరలు పెరిగాయని వ్యాపారులు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూరగాయాల తోటలు దెబ్బతినడం, నీటిలో మునిగిపోవడం వల్ల ఉత్పత్తులు పాడై పోవడంతో సరుకు రావ డం తగ్గింది. అంతేగాక మార్కెటింగ్ శాఖ అధికారులు పరిశీలన కూడా లేకుండా పోయింది. మార్కెట్లోకి ఏయే రకాల వస్తు వులు రావడం ఆగిపోయిందో.. ప్రత్యామ్నా యంగా ఎక్కడ నుంచి తీసుకురావాలన్నదీ ఇంకా ప్రణాళికలు రూపొందించక పోవడంతో ధరలు పెరిపోయాయని వినియోగదారులు వాపోతున్నారు.

## శ్రీ శక్తి పీఠంలో ఖాళీ కాలబైరవ నవరాత్రి ఉత్సవాలు ముగింపు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు పేట సమీపంలో కలిసి ఉన్న శ్రీ శక్తి పీఠంలో గురువారంతో ఖాళీ కాలభైరవ నవరాత్రు ఉత్సవాలు ముగిసాయి ఈ సందర్భంగా కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వర నంద మహాభారత స్వామి పర్యవేక్షణలో మంత్ర మహేశ్వరి బ్రహ్మానంద భారతి కాలభైరవ స్వామికి 108 రకాల విశిష్ట ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు అనంతరం నూతన వస్త్రాలు ధరింపజేసి పలు రకాల పుష్పాలతో స్వామివారిని అలంకరించారు 350 మంది కాలభైరవ దీక్షపట్టిన భక్తులు మహేశ్వరి రమ్య నందభారతి దీక్ష విరవింపజేశారు పిఠానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు.

## యర్రావారిపాలెం ఎంపీడీఓగా కె.దివాకర్



**యర్రావారిపాలెం, మేజర్ న్యూస్:** యర్రావారిపాలెం మండల ఎంపీడీఓ గా కె.దివాకర్ గురువారం బాధ్యతలను చేపట్టారు. సత్యసాయి జిల్లా ముదిగుబ్బం మండలం డిప్యూటీ ఎంపీడీవో గా పని చేసిన ఆయన పదోన్నతి పై యర్రావారిపాలెం మండల ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు యర్రావారిపాలెం మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ప్రజల మన్ననలను పొందేలా సేవలందించాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానన్నారు. కూటమి నాయకుల సమన్వయంతో మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అన్ని శాఖల అధికారులు తమ సహకారం అందించాలని కోరారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమను సంప్రదించాలని మధ్యవర్తులను సంప్రదించాల్సిన అవసరం లేదన్నారు.

## బెల్ట్ షాపు యజమాన్యంపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండి..




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందిన వైన్ షాపుని ప్రారంభించ నీయకుండా అడ్డుపడుతున్న బెల్టు షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలని గౌడ సంక్షేమ సంఘం సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ఈ ప్రభుత్వంలో మద్యం షాపుల టెండర్ ద్వారా 28 మంది దరఖాస్తు చేసుకోగా,అందులో అత్తరాల నారాయణ అనే వ్యక్తి పేరు మీద ఒక్కరికి మాత్రమే పుత్తూరు నందు షాపు మంజూరైనది. దీంతో 28 కుటుంబాలకు చెందిన గౌడ సంఘం సభ్యులు అందరూ కలిసికట్టుగా నిర్వహించుకుంటున్నాము. అధికారుల సూచన మేరకు షాపును మార్చాలని కోరగా మొదట తొర్రూరు బైపాస్ రోడ్డు నందు, అక్కడి నుండి విష్ణు మహల్,ఈసలాపురం,తరువాత కళ్యాణపురం దగ్గరికి మార్చాము. బెల్ట్ షాపు నిర్వాహకులు పగలు రేయి మద్యం అమ్మడంతో మా షాపు తెరిస్తే వాళ్లకు వ్యాపారాలు దెబ్బతింటాయని బయట ఊరి నుంచి జనాలను తెచ్చి ధర్నాలు చేపించడం జరుగుతున్నది. మా షాపు వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదు. మా పైకి బయట ఊర్ల నుంచి మనుషులను రప్పించి దాడులకు దిగుతున్నారని వాపోయారు. మా బాధను అర్థం చేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మా షాపును తెరుచుకోవడానికి అనుమతులు ఇచ్చి,మాకు రక్షణ కల్పించాలని,బెల్టు షాపుపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో నాగరాజు గౌడ్,అత్తిరాల శ్రీరాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్,రాంబాబు గౌడ్, పురుషోత్తం గౌడ్,రామయ్య గౌడ్, ఉదయగిరి మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠాలు చెప్పమనే హెడ్ మాస్టర్ మాకొద్దు

- క్లాస్ లు చెప్పకుండా ఫోన్ లు చూసుకుంటున్న టీచర్లు...
- అడిగితే హెడ్ మాస్టర్ పై మూకుమ్మడి దాడికి దిగుతున్న ఉపాధ్యాయులు...
- మాకీ పాఠశాల వద్దని ఒకే నెలలో 15 మంది విద్యార్థులు బదిలీలు...



**వెంకటగిరి మేజర్‌న్యూస్:** స్కూల్ సమయంలో ఫోన్ లు పక్కనపెట్టి పిల్లలకు చదువు చెప్పండనడమే నేను చేస్తున్న పెద్ద తప్పని ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ వాపోయారు. పిల్లలకు పెట్టే భోజనం శుభ్రంగా ఉండాలని చెప్పడం కూడా పాఠశాలలో ఉపాధ్యాయులకు రుచించడం లేదని హెచ్ ఎమ్ అపర్ణ అన్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ కుమార్ పాఠశాలకి వస్తున్నారని తగు జాగ్రత్తలు పాటించాల్సిందిగా ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ చెప్పడంతో మాకే సలహాలు ఇస్తావా అంటూ టీచర్లు అందరూ కలిసి ఏకంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుపై దాడికి తెగబడ్డ ఘటన వెంకటగిరి రూరల్ పరిధిలోని కలవలపూడి హై స్కూల్ లో జరిగింది. ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి వస్తున్నాడని పాఠశాలకి సంబంధించిన పనిని కొత్తగా ఉద్యోగంలో చేరిన జీవనశ్రీ అనే ఉపాధ్యాయురాలుకి అప్పజెప్పడంతో ఆమె పని పూర్తి చేయకపోగా తనతో వాగ్వాదానికి దిగిందని హెచ్ ఎమ్ అపర్ణ వాపోయారు. ఈ విధంగా టీచర్లు స్కూల్ లో పాఠాలు సరిగా చెప్పకపోవడంతో ఒకే నెలలో 15 మంది విద్యార్థులు బదిలీ సర్టిఫికెట్లు తీసుకుని నిలిచిపోయారని హెచ్ ఎమ్ అపర్ణ విచారం వ్యక్తం చేశారు. బుధవారం మధ్యాహ్నం హెచ్ ఎమ్ అపర్ణ భోజనం చేసే సమయంలో జీవనశ్రీ ఆమెతో గొడవకు దిగి రాద్ధాంతం చేసిందని అపర్ణ బావోద్వేగానికి లోనయ్యారు. పాఠశాలలో జరుగుతున్న గొడవలు కాస్త జిల్లా అధికారుల దృష్టికి వెళ్లడంతో గురువారం డి వై ఇ ఒ సనత్ కుమార్ పాఠశాలకి పంపించారు. హెచ్ ఎమ్ మిగిలిన ఉపాధ్యాయులను విచారించి ఉన్నతాదికారులకు నివేదిక పంపిస్తామని సనత్ కుమార్ తెలిపారు. అధికారుల నిర్ణయం మేరకే చర్యలు ఉంటాయాని సనత్ కుమార్ స్పష్టం చేశారు.

## రోటరీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పౌష్టికాహారం



**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూ నిటీ హాల్లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పౌష్టికాహారం అందచేశారు. గురువారం జరిగిన సమావే శంలో శ్రీలక్ష్మి, పిఎం రావు దంపతుల దాతృత్వంతో క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ కార్యక్రమాల్లో పాల్గొనడం సంతృప్తి ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, కార్యదర్శి రాఘవరెడ్డి, వాసు గౌడ్, శ్రీనివాసరావు, ఎం హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, కోదండరామయ్య, గిరిబాబు, సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు.

**తడ మేజర్‌న్యూస్ :** మండలంలోని జాతీయ రహదారిపై ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన వ్యక్తిని తడ పోలీసులు 108 సహాయంతో శ్రీ సిటీ వైద్యశాలకు తరలించారు అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై తడ ఎస్సై కే కొండప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఘనంగా టీడీపీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గ టీడీపీ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాలు గురువారం ఘనంగా జరిగాయి. పలమనేరు పట్టణం, మండలం తోపాటు గంగవరం, పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవం గురువారం జరిగింది. పలమనేరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఆర్బిసి కుట్టి, ప్రధాన కార్యదర్శిగా గిరిబాబు, ఉపాధ్యక్షులుగా రూపేష్ లు తమ కార్యవర్గంతో ప్రమాణ ప్రమాణ స్వీకారం చేశారు. గంగవరం మండల పార్టీ అధ్యక్షులుగా సోమశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ప్రతాప్ రెడ్డి, బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులుగా కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం శెట్టి, పలమనేరు మండల పార్టీ అధ్యక్షులుగా నాగరాజ్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా గణేషు, పెద్దపంజాణి మండలం పార్టీ అధ్యక్షులుగా ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా చలపతిలు తమ కార్యవర్గాలతో ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## శ్రీకాళహస్తి , తొట్టంబేడు మండలాలు టీడీపీ అధ్యక్షులు ప్రమాణ స్వీకారం

- తెలుగుదేశం పార్టీ అభివృద్ధి లక్ష్యం
- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం, తొట్టంబేడు మండలాలు మండల పార్టీ అధ్యక్షులు బత్తుల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీకాళహస్తి పట్టణం, తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ మండలం, గ్రామ, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడమే నా లక్ష్యం ముందుకు పోతున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభించేలా బాధ్యతలు కేటాయించామని, అన్ని వర్గాలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్, మొత్తం మేడి మండలం పార్టీ అధ్యక్షులు ఆరు మునిరాజా నాయుడు బూత్ లెవెల్ ఏజెంట్లు, క్లస్టర్ ఇన్చార్జులు చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, నాగమల్లి దుర్గాప్రసాద్, వినయ్ కుమార్, కాసరం రమేష్, బాలాజీ రెడ్డి. తొట్టంబేడు మండలం నాయకులు గాలి మురళి నాయుడు, లెక్కల మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా టిడిపి మండల కమిటీ, బూత్ ఇన్-చార్జ్‌ల ప్రమాణస్వీకారం

**కోట మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని బూతు ఇంచార్జ్, కన్వీనర్, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రమాణస్వీకారం.గూడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నియోజకవర్గ శాసనసభ్యులు డా. పాశిం సునీల్ కుమార్ నేతృత్వంలో సంబరాలు ఘనంగా జరిగాయి. మండల కమిటీ,గ్రామ కమిటీ బూత్ ఇన్చార్జ్ లకు గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ దిశా నిర్దేశం చేశారు.బూత్ కన్వీనర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామాల్లో సమస్యలపై నేరుగా నన్ను కలవచ్చని ఎమ్మెల్యే పాశిం సునీల్ ఆదేశాలు జారీ చేశారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వివరించారు.నియోజకవర్గంలో ప్రజలందరికీ సమాన న్యాయం జరగాలని ప్రతి కార్యకర్త సంతృప్తి చెందేలా తమ పాలన ఉంటుందని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. బిజెపి,తెలుగుదేశం, జనసేన,కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత బూత్ కన్వీనర్ గ్రామ కమిటీ అధ్యక్షులదేనన్నారు.కోట మండలంలో నలుమూలల నుండి భారీ ఎత్తున తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ పసుపు సైన్యం. జై ఎన్టీఆర్ జై చంద్రబాబు జై సునీల్ అన్న నినాదాలుతో టిడిపి పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, కనుపూరు ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ చిల్లకురు దశరథ రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు,దారా సురేష్, శంషుద్దీన్,వాకా విజయ్ భాస్కర్ రెడ్డి, నౌషాద్ భాషా,చిట్టీ,పల్లె మల్లు వెంకటకృష్ణారెడ్డి,టి యన్ టి యు సి అధ్యక్షులు వాటం భేటీ చెంగల్, గురునాథం రావు,యస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి, ఎంపీటీసీ యానాటి నారాయణ, అనూక్, తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు మీజూరు మధుబాబు,చిరంజీవి, షేక్ మస్తాన్ భాష, కిల్లా రోహిత్, కోటి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





## తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత

- నరసింహ యాదవ్

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రధాన్యం లభిస్తుందని జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్ పేర్కొన్నారు. గురువారం గూడూరులో ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో పార్టీ బాధ్యతలు పొందిన కార్యకర్తల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తలకు ప్రాధాన్యం ఉంటుందనడాని మాలాంటి వారే నిదర్శనమన్నారు. కష్టపడి పనిచేయడం మన ధర్మమని ఫలితం తప్పక ఉంటుందని చెప్పారు. ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం చేస్తున్న మండలం /క్లస్టర్/యూనిట్ /గ్రామ / బూత్ కమిటీ కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ మీమీ గ్రామాల్లో మీరే నాయకులని మీ ప్రాధాన్యం ఎక్కడా తగ్గనివ్వనని హామీ ఇచ్చారు. బూత్ కన్వీనర్‌లు గ్రామ అధ్యక్షులు నేరుగా మాట్లాడే విధంగా కార్యాలయంలో ప్రత్యేక ఫోన్ సౌకర్యం కల్పించడం జరిగుతుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కిషోర్ నాయుడు, బిల్లు చెంచురామయ్య, మస్తాన్ నాయుడు, అబ్దుల్ రహీమ్ ఇజ్రాయెల్ కుమార్, చంద్రమౌళి నాయుడు, పెప్పెళ్ల అమరయ్యనాయుడు మట్టం శ్రావణి, లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి ఎఎంసి డైరెక్టర్ సుప్రజ, సతీష్ యాదవ్, మేకల కుమార్ యాదవ యశ్వంత్ సతీష్ రెడ్డి ఎన్ చిరంజీవి, నెల్లూరు మోహన్ రెడ్డి, జలీల్ బాష మధు, విజయశేఖర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో రివ్యూ సమావేశం



**వాకాడు మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పంచాయతీల పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో మండలంలోని అన్ని సచివాలయాల్లో ఉండేటటువంటి జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ లో ఉన్న వివిధ పెండింగ్ సర్వేలపై (ముఖ్యంగా సిటిజెన్ ఈ.కే.వై.సీ,కౌశలం)పై రివ్యూ చేశారు. ఈ సర్వేలలో ఎటువంటి అవకతవకలు, అలసత్వం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని, జిల్లా పరిధిలోని మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలని, ఈ సర్వేలలో ఏమైనా అవాంతరాలు ఉన్న యెడల వెంటనే తెలియ చేయాలని ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. పంచాయతీలో ఉన్న వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ రివ్యూ మీటింగ్ లో మొత్తం 12 సచివాలయాల గాను కేవలం ఎనిమిది పంచాయతీ కార్యదర్శిల వారు మాత్రమే హాజరవ్వడం జరిగింది అని ఎంపీడీవో తెలిపారు. మిగిలిన ఇద్దరు గైర్హాజరు అయ్యారు అని, వారికి వెంటనే షోకాజ్ నోటీస్ ను మంజూరు చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకి సమర్పించడం జరిగింది అని తెలియజేశారు. ఈ రివ్యూ మీటింగ్ లో ఎంపీడీవో తో పాటు డిప్యూటీ ఎంపీడీవో ఎన్ దేవదానం, కార్యాలయం ఏ.వో సి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## కల్తీ నెయ్యి..ఒక స్కామ్ .. ఇది హిందూ మనోభావాలు దెబ్బతీసేలా ఉంది

- అన్ని ఆధారాలతో సీల్డ్ కవర్‌తో సిట్ అధికారులను కలుస్తా
- జనసేన తిరుపతి నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** కల్తీ నెయ్యి ఓ స్కామని, ఈ విషయంలో తన దగ్గర ఉన్న సమాచారాన్ని త్వరలో సిట్ అధికారులను కలిసి ఆధారాలను సీల్డ్ కవర్లో అందజేస్తానని తెలిపారు. గురువారం స్థానిక ప్రశ్న నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ధర్మారెడ్డి ఈవోగా పనిచేసిన నాలుగేళ్ల కాలంలో జేఈఓ ఆఫీసులో పని చేసిన ముగ్గురు సూపరింటెండెంట్ లు, చైర్మన్ ఆఫీస్ లో పనిచేసిన సూపర్ ఇంటెండెంట్ లు, సీసీలను కూడా విచారిస్తే..అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని,ఈ విచారణలో తప్పు తేలితే వాళ్లని జైలుకు పంపాలని కోరారు.ఇంతటితో ఈ కల్తీ నెయ్యి విషయాన్ని వదిలేయలేమని కొంతమంది తనను కోరడం జరిగిందని, అయితే తాను వీరి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. కారణం..తన వెనక సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని కోరుకునే జనసేన అధ్యక్షుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెన్నుదన్నుగా ఉన్నారన్నారు.తమకు ఏదైనా జరిగితే ఆయనే చూసుకుంటారని,ఆయన ఇచ్చిన ధైర్యంతో ముందుకు వెళ్తామని తేల్చి చెప్పారు.ప్రభుత్వం మారినా టీటీడీ దేవస్థానంలో పనిచేసే ఎంప్లాయిస్ ఇంకా కొంతమంది ధర్మారెడ్డి మనుషులు అన్ని వ్యవస్థల్లో ఉన్నారని,ఇంకా ఆయనకు సహాయ సహకారాలు అందిస్తున్నారని,ఆయన మూడు సంవత్సరాల కాల్ లిస్ట్ ఆధారంగా ఎంక్వయిరీ చేస్తే అన్ని విషయాలు బయట పడతాయని, ఎవరెవరు ఈ అవినీతిలో భాగస్వాములుగా ఉన్నారో తెలుస్తుందన్నారు. లడ్డు కల్తీ విషయంలో ఒక మతాన్ని పైకి తేవడంలో హిందూ సాంప్రదాయం పైన కక్షగట్టి,90 శాతం హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కల్తి నీ విషయంలో గత పాలకమండలిలో ఎవరైతే వైవి సుబ్బారెడ్డికి సహకరించారో.. వారిని సైతం పిలిచి విచారించి,తప్పుందని తెలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ స్టేట్ సెక్రటరీ ఆకేపాటి సుభాషిని,జిల్లా కార్యదర్శి హేమంత్ కుమార్, తిరుపతి పట్టణ కార్యదర్శి కే.దుర్గ, మనోజ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# నృత్యం భగవంతుని స్వరూపం

## శివుని విలయతాండవం నుంచి జాలువారిన ఓ అద్భుతమే నృత్యం : వీసీ ఉమ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శివుని విలయతాండవం నుంచి



జాలువారిన ఓ అద్భుతమే నృత్యమని, ఆయన నటరాజు రూపంలో నృత్య ప్రదర్శనలో సృష్టి, స్థితి, లయలతో పోల్చుతారని, అలాంటి నృత్యం భగవంతుని స్వరూపమని మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ తెలిపారు.

**పద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో....** "నృత్య వాహిని" అనే మూడు రోజుల అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి నృత్య మహోత్సవం గురువారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విసి వి.ఉమ, ప్రధాన వక్తగా మైసూరు విశ్వవిద్యాలయంకు చెందిన ప్రొ.హెచ్.కె. శీలశ్రీధర్, విశిష్ట అతిథిగా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.ఎన్.రజని, కన్వీనర్ ప్రొ. పి.విజయలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. హిమబిందు హాజరై జ్యోతి ప్రమరణ చేసి నృత్య వాహిని కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ నృత్యాలకు మూలం ఆది పురుషుడు శివుడని, ఆయన తన నాట్యంతో విశ్వాన్ని అనుసంధానం చేస్తున్నారో తెలిపారు. ప్రొ. హెచ్.కె.శీలశ్రీధర్ మాట్లాడుతూ గ్లోబల్ డ్యాన్స్ ఫెస్టివల్ మహత్సవం సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా నృత్య సంప్రదాయాలను ప్రదర్శిస్తుందన్నారు. అటువంటి ప్రతిభావంతులైన కళాకారులకు తమ ప్రతిభను చూపించడానికి నృత్య వాహిని వేదికగా నిలిచిందన్నారు. నృత్య వారసత్వాన్ని సంరక్షించడం, పునరుద్ధరించడం, కొత్త నృత్యరూపాలను ప్రోత్సాహం అని తెలిపారు.

**శ్రీలంక కాండియన్ డాన్స్ వర్క్ షాప్....** మొదటిరోజు శ్రీలంకకు చెందిన కాండియన్ డాన్స్ వర్క్ షాప్ ధృతి హాల్ ప్రారంభించారు. ఈ సెషన్‌ను డా.డబ్ల్యు.ఎం.హెచ్.జి.యూ. ఇండికా టిక్రి బండార వీరకూన్ బృందం యూనివర్సిటీ ఆఫ్ విజువల్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, శ్రీలంక వారు తమ ప్రదర్శనను ప్రదర్శించారు. కళాకారులు శ్రీలంకకు చెందిన కాండియన్ డాన్సును స్వఅనుభవంతో చేసి నేర్చుకున్నారు. మధ్యాహ్నం మహారాష్ట్ర నాసిక్‌కు చెందిన మి.అక్షయ్ సహానే అనంత నృత్యం బృందం కథక్ నృత్యంపై వర్క్‌షాప్ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ డీన్లు, విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈ - ఆటోలను పంపిణీ చేసిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని పంచాయితీలలో, గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగు పరిచే దిశగా.. చెత్త సేకరణ చేయడం కోసం ఈ-ఆటోలను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పంపిణీ చేశారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ – ఆటోల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి గ్రామాలలో పరిశుభ్రత, శానిటేషన్ కోసం పంచాయతీలకు ఈఆటోలను కొనుగోలు



చేసి గ్రీన్ అంబాసిడర్ల ద్వారా చెత్త సేకరణ చేయడానికి సంబంధిత పంచాయతీలకు పంపిణీ చేశామన్నారు. భారత ప్రభుత్వం సామాజిక న్యాయశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రధానమంత్రి ఆదర్శ గ్రామయోజన పథకం ద్వారా మన జిల్లాలో 221 గ్రామాలు ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద ఎంపిక కాబడ్డాయన్నారు. ఎస్సీ గ్రామాలు ఇతర గ్రామాల లాగా అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో ముందు ఉండేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ పథకం ద్వారా సెంట్రల్ గ్రాంట్‌ను మంజూరు చేస్తుందన్నారు. ఎస్‌సి గ్రామాలలో ప్రజల ఆరోగ్యం, చదువు, తాగునీరు, స్కిల్ డెవలప్మెంట్, శానిటేషన్, డిజిటల్ ఇంక్లుష‌న్ వంటివి ఈ పథకం అమలు చేస్తుందన్నారు. ఎస్.సి గ్రామాల్లో శానిటేషన్, పరిశుభ్రత ఉండేలా సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నేడు మన జిల్లాలో 20 గ్రామాలకు ఈ బిఆటో లను కొనుగోలు చేసి ఆ గ్రామాలకు గ్రీన్ అంబాసిడర్ల ల ద్వారా చెత్త సేకరణ చేయడానికి పంపిణీ చేయడం జరిగినది తెలిపారు. సంబంధిత అధికారులు మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ కోసం సమగ్ర చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్ని, జిల్లా పరిషత్ సిఈఓ రవి నాయుడు, డిపిఓ సుశీల దేవి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# లక్ష మెజారిటీయే లక్ష్యం

## కుప్పంలో పండుగలా కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం

## రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కుప్పంకు నామినేటెడ్ పదవులు

## పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు : ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాబోవు 2029సార్వత్రిక ఎన్నికలలో అధినేత చంద్రబాబు నాయుడుకి లక్ష మెజారిటీ తెచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలని టిడిపి శ్రేణులకు ఎమ్మెల్సీ



కంచర్ల శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. గురువారం నాలుగు మండలాల్లో పార్టీ ప్రకటించిన పార్టీ నూతన మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, కో-క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, కో-యూనిట్ ఇన్‌చార్జిలు, గ్రామ పంచాయితీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, కో-బూత్ కన్వీ నర్లు ప్రమాణ స్వీకారాన్ని గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. కుప్పం చెరువుకట్ట నుండి భారీర్యాలీగా బయలు దేరినపార్టీ కార్యకర్తలు, నాయకులు బస్టాండ్‌లో ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నారా చంద్రబాబునాయుడు కుప్పంను దేశపటంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, మనం కూడా మన వంతు సహాయాన్ని మద్దతును ఆయనకు ఇవ్వాలన్నారు. రాబోవు 2029 సంస్థాగత ఎన్నికల్లో చంద్రబాబును లక్ష మెజారిటీతో గెలిపించి ఆయన రుణం తీర్చుకోవాలన్నారు. కష్టపడే ప్రతి ఒక్కరికి పదవులు తప్పకుండా వస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ వైస్‌చైర్మన్ పి.ఎస్.మునిరత్నం మాట్లా డుతూ క్రమశిక్షణ కలిగిన మహోన్నత పార్టీ తెలుగుదేశం పార్టీ అని అంతే క్రమ శిక్షణ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కలిసికట్టుగా పనిచేయాలన్నా రు. పదవులు వచ్చిందని గర్వపడితే పదవులు పోయే ప్రమాదం కూడా ఉందన్నారు. పదవులు పొందిన వారికి మిగిలిన వారు సహకరించి ప్రజాసమస్యల పరిష్కారానికి తోడ్పాటును అందించాలని కోరారు. అంతకు ముందు నాలుగు మండలాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కుప్పం చెరువు కట్ట నుంచి భారీ ర్యాలీగా వచ్చి పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్టార్టప్ గ్రోత్ స్ట్రాటజీస్ సెమినార్ విజయవంతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎస్ఎస్ఐఐఈ-టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ ఆధ్వర్యంలో మైటీ-జెనెసిస్ ప్రోగ్రాం ద్వారా ఐడియా టు ఐకాన్ స్టార్టప్ గ్రోత్ స్ట్రాటజీస్ సిరీస్-2 సెమినార్‌ను గురువారం సావేరి సెమినార్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిపుణురాలు నిర్మలదత్తా బిజినెస్ స్ట్రాటజీ టెక్నాలజీ లీడర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ మాజీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత జెనరేటివ్ వివిధ రంగాల్లో పెరుగుతున్న ప్రభావంపై ప్రసంగించారు. డా.దీపక్ సిర్దేశ్ముఖ్, ప్రెసిడెంట్ సెన్సల్ హెల్త్, యూఎస్ఏ హెల్త్‌కేర్ రంగంలో ఏఐ డిజిటల్ టెక్నాలజీల అవకాశాలు సవాళ్లు అనే అంశంపై మాట్లాడారు. విద్యార్థులు, స్టార్టప్ ప్రతినిధులు ప్రశ్నలు అడిగి నిపుణులతో చర్చల్లో పాల్గొని ఏఐ ఆవిష్కరణలు, వ్యాపార రంగాన్ని మార్చేస్తుందో లోతైన అవగాహన పొందారు. సిఈఓ, ఎస్ఎస్ఐఐఈ-టిబిఐ, డా.జె.సూర్యకుమార్ మాట్లాడుతూ "మైటీ-జెనెసిస్" ప్రోగ్రామ్ ద్వారా మేము టియర్ వివిధ నగరాల



నుంచి వచ్చిన స్టార్టప్‌లను ప్రోత్సహిస్తూ ఏఐ, ఎమ్మెల్, బ్లాక్‌చెయిన్, డీప్‌టెక్ హెల్త్‌కేర్, సైబర్‌సెక్యూరిటీ వంటి రంగాల్లో పనిచేస్తున్న సంస్థలకు మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని ముఖ్య అతిథులును సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 260 మంది విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు స్టార్టప్ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు చేయండి : కలెక్టర్




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించి 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఇంచార్జీ జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్, డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు రోజ్మాండ్, సుధా రాణి, తిరుపతి, శ్రీ కాళహస్తి ఆర్‌డిఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, నియోజక వర్గాల తుహసీల్దార్లు, జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల సరళీకరణ తదితర అంశాలపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా ఎస్.వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించి 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు చేశామని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో 38 పోలింగ్ కేంద్రాలలో ప్రాంతాల మార్పు, 9 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు, 164 నూతన పోలింగ్ కేంద్రాల గుర్తింపు, 44 పోలింగ్ కేంద్రములు విలీనం చేయడం వలన జిల్లాలో గతంలో ఉన్న 2141 పోలింగ్ కేంద్రములకు గాను 2261 పెరుగు తాయని తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల వారిని అభ్యంతరాలు ఏమన్నా ఉంటే తెలుపమన్నారు.

# ఘనంగా క్యాంఫోర్డ్ స్కూల్ వ్యవస్థాపకులు మహేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ విద్యార్థి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ క్యాంఫోర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ మహేష్ రెడ్డి 60వ జన్మదిన వేడుకలు గురువారం నగరంలోని స్థానిక గంగనపల్లె వెస్ట్ క్యాంపస్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఆ స్కూల్ పూర్వవిద్యార్థి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వరుణ్‌కుమార్ మాట్లాడుతూ 25 ఏళ్ల నాటి గుర్తులను పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తన రాజకీయ వ్యక్తిత్వం ఎదుగుదలలో క్యాంఫోర్డ్ స్కూల్‌మహేష్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదన్నారు. చిన్ననాటి స్మృతులతో తన బాల్యాన్ని నెమరువేసుకునే అదృష్టాన్ని ఈ వేదిక ద్వారా దక్కిందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. వరుణ్ ప్రసంగానికి అపూర్వ స్పందన రాగా, అందరూ ఉద్విగ్నభరితమైన క్షణాలకి లోనయ్యారు. విద్యను వ్యాపార మార్గంగా చూడకుండా, విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడడంలో సంస్థ చేసిన కృషి అనిర్వచనీయం అని కొనియాడారు. మహేష్ రెడ్డికి వేల మంది విద్యార్థులుఎప్పటికి ఋణపడి ఉంటారని, తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో ఆయన పాత్ర అజరామరంగా ఉంటుందని పేర్కొన్నారు. దాదాపు 20నిమిషాలు గుండెలోతు నుండి వరుణ్ చేసిన ప్రసంగానికి పూర్వవిద్యార్థుల, ఉపాధ్యాయులు, యాజమాన్యం ప్రస్తుత తరగతుల విద్యార్థులు కరతాళధ్వనలతో, కేరింతలతో ప్రాంగణం మొత్తం మారుమోగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు ప్రైవేట్ విద్యాసంస్థల అధినేతలు, కింగ్స్ పాఠశాల చైర్మన్ రాజా, విజయం విద్యాసంస్థల చైర్మన్ తేజోమూర్తి పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి విజేతలకు కలెక్టర్ అభినందనలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయిలో రెవెన్యూ క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లా



రెవెన్యూ విభాగం నుంచి పాల్గొని పథకాలు సాధించిన విజేతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అభినందించారు. ఈనెల ఏడో తేదీ నుంచి మూడు రోజులు పాటు అనంతపురం వేదికగా ఏడవ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా సాంస్కృతిక పోటీలు జరిగాయి. ఇందులో జిల్లా రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్లు సురేంద్ర, జయరాజ్ క్యారమ్స్‌లో ప్రథమ స్థానం, పుత్తూరు తహసీల్దార్ కార్యాలయం టైపిస్ట్ మ్యూజికల్ చైర్స్ నందు ద్వితీయ స్థానం సాధించారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు పథకాలు సాధించిన వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఏపీ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ కలెక్టర్‌కు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ క్రీడల్లో మరిన్ని పథకాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా ఉద్యోగులకు పనులు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెవిన్యూ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అశోక్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ గోపి నాథ్ రెడ్డి, జిల్లా కోశాధికారి రూప్ చాంద్, క్రీడా సాంస్కృతిక సెక్రటరీ దిలీప్, కలెక్టరేట్ శాఖ ప్రెసిడెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

# రూ.3.10లక్షలు పలికిన వినాయక సాగర్, గ్లోగార్డెన్ ప్రవేశ రుసుం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని బొంతాలమ్మ గుడి వద్ద ఉన్న వినాయకసాగర్ పార్కు, గ్లో గార్డెన్ ప్రవేశ రుసుం వసూలుకు వేలంలో రూ.3,10,666 పలికిందని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. కరకంబాడీ మార్గంలోని వినాయక సాగర్, గ్లో గార్డెన్‌లోనికి ప్రవేశ రుసుము వసూలు చేసుకొనే హక్కులు కొరకు, వినాయక సాగర్ పార్కులోని గేమ్ జోన్ నిర్వహణకు, వినాయక సాగర్ పార్కునకు, స్విమ్మింగ్ పూల్‌కు, బొంతాలమ్మగుడి పక్కన నిర్మించిన షాపులకు వచ్చు సందర్శకుల నుండి పార్కింగ్ రుసుం వసూలు చేసుకొను హక్కు కొరకు, వినాయక సాగర్ పార్కులోని స్విమ్మింగ్ పూల్ నిర్వహణ కొరకు మూడు సంవత్సరముల కాలంనకు లీజు పద్ధతిపై ఇచ్చుటకు సీల్డ్ టెండరు, బహిరంగ వేలంను కమిషనర్ సమక్షంలో గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేలంలో గేమ్‌జోన్ నిర్వహణకు ఎవ్వరూ ఆసక్తి చూపనందున, పార్కు వద్ద గల స్విమ్మింగ్ పూల్ నిర్వహణకు బహిరంగ వేలమునకు ఒక్క టెండరు మాత్రమే వచ్చినది, సదరు టెండరు గెజిట్ లోని నిబంధనలకు లోబడి రానందున వాయిదా వేయడమైనట్లు తెలిపారు. వినాయకసాగర్ పార్కు మరియు గ్లో గార్డెన్ ప్రవేశరుసుం వసూలుకు శరవణ కుమార్ రూ.3.10లక్షలతో హెచ్చు పాటదారుడుగా నిలిచారు. వినాయక సాగర్ పార్కు, స్విమ్మింగ్ పూల్, షాపింగ్ కాంప్లెక్స్ వచ్చు సందర్శకుల నుండి పార్కింగ్కు టెండరు,బహిరంగ వేలం నందు హెచ్చు పాటదారుడుగా రూ.1.35లక్షలతో కృష్ణారెడ్డి హెచ్చు పాటదారుడు నిలిచారు. ఇందులో హెచ్చు పాటదారులైన వారికి కేటాయించారు. ఈ వేలంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ ఎస్.కె.బాబు, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతుమాధవ్, రవి పాల్గొన్నారు.

# నారాయణలో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక కొంగారెడ్డిపల్లి నందు గల నారాయణ పాఠశాలలో ప్రీ ప్రైమరీ కి సంబంధించిన ఎస్ఎల్‌పి కార్యక్రమంను ఆ విద్యా సంస్థ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల డిజిఎం కొండలరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా నారాయణ పాఠశాలలు విద్యను బోధిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని, జూన్ నెల నుండి ఇప్పటివరకు విద్యార్థులు నేర్చుకున్న అంశాలను విద్యార్థుల సృజనాత్మకత ద్వారా తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయం రవీంద్ర పని కుమార్, ఆర్ అండ్ డి అరబి, కోఆర్డినేటర్ తహసీన్, ఆర్ఐ జూల్ఫీ ప్రిన్సిపాల్ ఏకాంబరం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కిట్టయ్య మృతిపై స్పందించిన పవన్ కల్యాణ్

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో రైతు కిట్టయ్య ఏనుగుదాడిలో మరణించిన ఘటనపై ఉపముఖ్యమంత్రి, అటవీపర్యావరణశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. పీసీసీఎఫ్ సంబంధిత అధికారులతో గురువారం ఉదయం ఈ ఘటనపై చర్చించారు. రైతు కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని అధికారులను ఆదేశించారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేసే ప్రక్రియను మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలవారీగానూ, రైతులతోనూ సోషల్‌మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్స్ట్‌మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుందన్నారు. తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా తాజా ఘటన చోటు చేసుకొందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని అటవీశాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామన్నారు.



**మృతుడి కుటుంబానికి రూ.10 లక్షలు నష్టపరిహారం...** కూర్మాయిపల్లి వద్ద ఏనుగు దాడిలో మృతి చెందిన కిట్టప్ప కుటుంబానికి రూ.10లక్షలు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు కుప్పం ఫారెస్ట్‌రేంజర్ ఆఫీసర్ జయశంకర్ తెలిపారు. కిట్టప్ప కుటుంబ సభ్యులకు ప్రస్తుతం రూ.5లక్షలు ఇవ్వడం జరుగుతుందని, త్వరలోనే మరో రూ.5లక్షలు చెక్కును అందివ్వనున్నట్లు చెప్పారు. కిట్టప్ప మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం :ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది**

**శ్రీనివాసకళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుల ప్రమాణస్వీకర కార్యక్రమం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** టీడీపీ అంటేనే కార్యకర్తల పార్టీ అని, పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఈ పార్టీ పనిచేస్తుందని, నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి పార్టీలో ఎల్లప్పుడూ సముచితమైన స్థానం అధిష్టానం గుర్తిస్తుందని నాయుడుపేటలోని శ్రీనివాసకళ్యాణ మండపం నందు నియోజకవర్గ స్థాయి టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుల ప్రమాణస్వీకర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సారథ్యంలో నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఎంపికైన కన్వీనర్లు, అధ్యక్షులచే ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ గ్రామస్థాయినుంచి కష్టపడితేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని కార్యకర్తలు, నాయకులు పార్టీఅభ్యున్నతికి కష్టపడి పనిచేయాలన్నారు. కూటమి నాయకులు కష్టపడి పనిచేసి వైసీపీని 11సీట్లకు పరిమితం చేశామన్నారు.

**కార్యకర్తలే బాస్‌లు: మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం...** కూటమి ప్రభుత్వానికి టిడిపి కార్యకర్తల బాస్‌లు అని మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పార్టీ అమలు చేసిన క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ కీలకపాత్ర పోషించిందన్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈ వ్యవస్థ చాలా బాగా పని చేసిందన్నారు. పార్టీ కోసం రోజువారీగా కష్టపడిన నిజమైన యోధులు ఇక్కడ ప్రమాణస్వీకారం చేస్తున్నారన్నారు. ఇది కేవలం పదవి కాదు, పార్టీ పట్ల వారి నిబద్ధతకు దక్కిన గౌరవమన్నారు. ఎవరికి పదవులు వచ్చినా, రాకపోయినా ఎవరూ నిరాశ పడకూడదన్నారు. కార్యకర్తలందరూ తమ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి, రాబోయే ఎన్నికల కోసం సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిందంటే అది కార్యకర్తల కష్టామనని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ఎల్లప్పుడూ సముచిత స్థానం ఉంటుందని వారు ఏది చెబితే అదే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సంచి కిష్టయ్య, ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

## కుప్పం మండల యువత అధ్యక్షులుగా కనకరాజు



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం మండల యువత అధ్యక్షులుగా చెక్కునత్తం పంచాయతీ, కూసురు గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకులు కనకరాజును పార్టీ నియమించింది.గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన నూతన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వంబు చేయకుండా నిరంతరం పార్టీ బలోపేతాని కృషి చేస్తూ... మండలంలోని యువతకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ అవకాశంను కనకరాజుకు కల్పించడం పట్ల స్థానిక నాయకులు, ప్రజలు, యువత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నంకు, పికెయం హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుకు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆనందం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

## 58వ జాతీయగ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం



**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక శాఖ గ్రంథాలయంలో నవంబర్ 14 నుండి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం కానున్నాయని స్థానిక గ్రంథాలయ అధికారి హేమ కుమార్ తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశం విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి ఇక్కడున్నటువంటి అనేక పుస్తకాలను చదివి జ్ఞానాన్ని సంపాదించడమే ముఖ్య లక్ష్యంగా ఉండాలని తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, గ్రంథాల ఉద్యమ పితామహులను స్మరించుకోవడం, కవి సమ్మేళనం, విద్యార్థులు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, మహిళా దినోత్సవం, డిజిటల్ గ్రంథాలయాల పై అవగాహన మొదలైన కార్యక్రమాలు. ఈ వారోత్సవాలలో విద్యార్థులు పాల్గొనాలని గ్రంథాలయ అధికారి హేమంత్ కుమార్ తెలిపారు

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**శాంతిపురం: మేజర్ న్యూస్:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 14 వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్టు శాంతిపురం శాఖ గ్రంథాలయ అధికారిని సుభాషిణి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ అంశాల లో వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.గ్రంథాలయాల అవశ్యకత,గ్రంథాలయాల్లో వసతుల కల్పన,ప్రజల్లో పఠనాసక్తి పెంచడం వారోత్సవాల ముఖ్య ఉద్దేశ మన్నారు. వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## రైలు ఢీకొని వ్యక్తికి గాయాలు

**తడ, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం లోని చేనుగుంట గ్రామం ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద 25 సంవత్సరములు కలిగిన ఓ గుర్తు తెలియని వ్యక్తి రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొన్నది స్థానికులు గమనించి 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా వెంటనే స్పందించిన అంబులెన్స్ గాయపడిన వ్యక్తిని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించినట్లు రైల్వే జి ఆర్ పి పోలీసులు తెలిపారు ఈ గాయపడిన వ్యక్తి ఆచూకీ తెలిసినవారు సూళ్లూరుపేట జిఆర్పి పోలీసులను సంప్రదించాలని కోరారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



## ప్రారంభమైన నూతన తారు రోడ్డు నిర్మాణం పనులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కర్ణాటక బార్డర్ నుండి రాళ్లబూదుగూరు మీదుగా ఏడవ మైలు వరకు సుమారు 4.5 కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణం పనులు గురువారం ప్రారంభించారు.సుమారు 18 సంవత్సరాల క్రితం వేసిన తారు రోడ్డు అప్పటి ప్రభుత్వం హయాంలో తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. కుప్పం నుండి కె.జి.ఎఫ్ కు రాళ్ళబూదుగూరు మీదుగా అంతర్ రాష్ట్ర రాకపోకలు ముఖ్య రహదారి ఉండేది.కొన్ని సంవత్సరాల తర్వాత రాకపోకల వల్ల రోడ్డు దెబ్బతింది, అప్పటి నుంచి ఇప్పటి వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులు జరగలేదు అని ఇప్పుడు ప్రభుత్వం తారు రోడ్డు పనులు ప్రారంభించారు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు.

## తొట్టంబేడు టీడీపీ అధ్యక్షుడిగా రావిళ్ళ మునిరాజనాయుడు



**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఆర్ మునిరాజానాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్కరికి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తమ వెన్నంటే ఉండి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో మండల అధ్యక్షులుగా పనిచేసిన గాలి మురళి నాయుడు ప్రజలకి ఎంతో అందుబాటులో ఉండి సేవ చేశారని కొనియాడారు. టీడీపీ మండల, గ్రామ, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్ల ప్రమాణస్వీకారం చేశారు. పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభించేలా బాధ్యతలు కేటాయించామని, అన్ని వర్గాలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించామని ఎమ్మెల్యే తెలిపారు.

## అండర్ బ్రిడ్జ్‌కి అదనపు యాక్సెస్ రోడ్డుకు రైల్వే శాఖ ఆమోదం : ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎంపీ మద్దిల గురుమూర్తి కృషి ఫలితంగా తిరుపతి-రేణిగుంట ప్రధాన రహదారిపై రైల్వే గేటు నంబర్ 107 వద్ద నిర్మిస్తున్న రోడ్ అండర్ బ్రిడ్జి నుండి తిరుపతి వైపుకు మాత్రమే యాక్సెస్ రోడ్డు ఉండగా ఇందుకు అదనంగా ఎడమ వైపుకు వైపుకు అనగా రేణిగుంట వైపు యాక్సెస్ రోడ్డును ఏర్పాటు చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే నుంచి ఆమోదం లభించింది. తిరుపతి నగర విస్తరణతో ట్రాఫిక్ భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జ్‌కు పాత హీరోహోండా షోరూం వద్ద రైల్వే గేట్ నంబర్ 107 వైపు మాత్రమే యాక్సెస్ ఉండటంతో భవిష్యత్తులో వాహనదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ముందుచూపుతో ఎంపీ గురుమూర్తి గుర్తించారు. అందుకే కాటన్ మిల్ గేట్ నంబర్ 108 వైపుగా కూడా అదనపు యాక్సెస్ రోడ్డు అవసరమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవకి లేఖ రాశారు. ఎంపీ ప్రతిపాదనపై రైల్వే శాఖ సాధ్యాసాధ్యాల పరిశీలన జరిపి యాక్సెస్ రోడ్డు ఏర్పాటు సాధ్యమని తేల్చింది. ఈ మేరకు రైల్వే జీఎం ఎంపీకి లేఖ ద్వారా సమాచారం అందించారు. ఈ నిర్ణయంతో తిరుపతి-రేణిగుంట మార్గం నుండి మంగళం, లీలామహల్ సర్కిల్ వైపుకు వాహనాలు సులభంగా వెళ్లే అవకాశం కలుగుతుందని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరానే లక్ష్యం

**-విద్యుత్ ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన**
**-ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ను తగ్గించండి**
**-విద్యుత్తు బకాయిల వసూలుకు ప్రాధాన్యం**
**-సమీక్ష సమావేశంలో సిఎండి శివశంకర్ లోతేటి**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి కోరారు. గురువారం స్థానిక ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నందు సంస్థ పరిధిలో మొట్టమొదటిసారిగా చీఫ్ ఇంజనీర్ స్థాయి నుంచి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి వరకు హాజరైన అధికారులతో సిఎండి శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అధికారులు, సిబ్బంది మెరుగైన, సత్వర సేవలను అందించాలన్నారు. విద్యుత్ అంతరాయాలపై సర్కిల్,డివిజన్,సబ్ డివిజన్,సెక్షన్ స్థాయిల్లో సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారులకు మానవత్వంతో మన స్ఫూర్తిగా సంతృప్తికరమైన సేవలందించాలని కోరారు. వినియోగదారుల సేవల్లో అలసత్వాన్ని దరి చేరనీయవద్దని హెచ్చరించారు. దయల్ యువర్ సిఎండి కార్యక్రమంలో సిబ్బంది అందిస్తున్న సేవలపై ఫిర్యాదులు అందుతున్నాయని,ఈ తరహా ఫిర్యాదులను తగ్గించేందుకు సిబ్బంది వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించాలని సూచించారు. సంస్థ పరిధిలో నెల్లూరు సర్కిల్లోని నెల్లూరు రూరల్,ఆత్మకూరు, కావలి డివిజన్లలో గతనెల 33కెవి ఫీడర్ ట్రిప్పింగ్స్, అలాగే పీలేరు,పుంగనూరు, కావలి, గూడూరు, తిరుపతి రూరల్ డివిజన్లలో ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ఎక్కువగా నమోదయ్యాయని,వాటిని తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డైరెక్టర్(ప్రాజెక్ట్స్, ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్(టెక్నికల్, హెచ్ఆర్ డి) కె. గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె.రామమోహన రావు,చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి,పి. హెచ్.జానకిరామ్, ఆది శేషయ్య, శోభా వాలెంటీనా, ఎం.ఉమాపతి, ఎం.మురళీ కుమార్,పి.సురేంద్ర నాయుడు,జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు,కృష్ణారెడ్డి,శ్రీకాంత్, సురేంద్ర రావు, మురళీధర్, రాజశేఖర్ రెడ్డి,విజయన్,చక్రపాణి,భాస్కర్ రెడ్డి, మోజెస్, శ్రీనివాసులు,జగదీష్, సూపరింటెండింగ్ ఇంజనీర్/సివిల్ డి. తిరుమల రావు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు రమణ,ఇస్మాయిల్ అహ్మద్, శేషాద్రి శేఖర్,ప్రదీప్ కుమార్,సంపత్ కుమార్,సుధాకర్,రాఘవేంద్ర, చంద్రశేఖర్ రావు,ఈశ్వర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన గ్రామసభ



**గుడిపాల, మేజర్‌న్యూస్:** వసంతపురం గ్రామపంచాయతీలో పసుమంద గ్రామంలో గురువారం స్థానిక ఎంపీటీసీ విజయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభకు ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శిరీష మాట్లాడుతూ ప్రజల సమస్యలు గ్రామాల అభివృద్ధి ముఖ్య ద్యేయంగా గ్రామసభలు నిర్వహిస్తారన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య రోడ్డు మరమ్మతులు గ్రామాలలో శుభ్రత కార్యక్ర మాలు, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రజలు తమ తమ అభిప్రా యాలను తెలియజేయడం ఈ సభ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలి పారు. సమస్య అధికారుల సమక్షంలో ఫిర్యాదు చేసి పరిష్కార చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రభుత్వ పథకాలలో అమలులో పార దర్శకత అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ విజయ లక్ష్మి మాట్లాడుతూ గ్రామసభలు ప్రజా పాలనలో కీలక పాత్ర పోషిస్తుం దని ఆమె తెలిపారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అవసరా లను తెలుసుకోవడం ద్వారా గ్రామాల అభివృద్ధికి వేగం వస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, రెవెన్యూ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఆచరించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చిన్నతనం నుంచి విద్యా ర్థులు ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని వాటిని ఆచరిస్తూ తల్లిదండ్రులకు స్నేహితులకు వాటిపై అవగాహన కల్పించాలని ట్రాఫిక్ సీఐ సంజీవి కుమార్ తెలియజేశారు. జిల్లా ఎస్పీఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు గురువారం తిరుమల బైపాస్ రోడ్డు లోని రత్నం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ అర్థం, హెల్మెట్ ప్రాముఖ్యత, జీబ్రా లైన్ వినియోగం, రోడ్డుపై నడుస్తున్నప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలను తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని, పిల్లలు చిన్న వయసులోనే ట్రాఫిక్ క్రమశిక్షణతో తెలుసుకుని భావి భారత పౌరులుగా ఎదగాలని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఇచ్చిన సందేశాన్ని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పురుషోత్తం రెడ్డి, మేనేజర్ వంశీకృష్ణ, స్కూల్ ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఉడా చైర్మన్ సురేష్‌బాబు

**కుప్పం,మేజర్ న్యూస్:** కలియుగ దైవం, ఏడుకొండలవాడు, తిరుమల తిరుపతి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని, టీడీపీ పికెయం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు దర్శించుకున్నారు. గురువారం కుటుంబ సమేతంగా ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు.ఆయన మాట్లాడుతూ మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించడం ఆనందదాయకంగా ఉందని వ్యాఖ్యానిం చారు. అన్నప్రసాదాన్ని చాలా చక్కని రుచితో పాటు శుచిగా చేస్తున్నారని ప్రశంసించారు. నిత్యం వేలాది మంది భక్తులకు స్వామివారి అన్నప్రసాదం అందజేస్తున్న తిరుమల బోర్డుకు అభినందనలు తెలిపారు. స్వామివారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.స్వామివారిని ఎప్పుడు దర్శించుకున్నా ఒక ప్రత్యేక అనుభూతి ఉంటుందని డాక్టర్ సురేష్ బాబు తెలిపారు.





## ఘనంగా ఎమ్మెల్సీ భరత్ పుట్టిన రోజు వేడుకలు



కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం నియోజకవర్గ వైఎస్ ఆర్సీపి సమన్వయకర్త,చిత్తూరు ఎమ్మెల్సీ కె.ఆర్.జె భరత్ పుట్టిన రోజు వేడుకలను వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా వైసీపీ యువ నాయకుడు అవినాష్ ఆధ్వర్యంలో కుప్పం బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో వికలాంగులకు, వృద్ధులకు 100 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతోపాటు పలువురికి పళ్ళను పంచిపెట్టారు.ఎమ్మెల్సీ కె.ఆర్.జె భరత్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ప్రత్యేక పూజలు సైతం నిర్వహించారు.ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను వంద సంవత్సరాలు జరుపుకుని సుఖ, సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముని, ఆనంద్, నాగరాజ్, వినయ్, నవీన్ మరియు అవినాష్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## సంప్రదాయాలు విద్యార్థుల్లో సామూహిక చైతన్యాన్ని పెంచుతాయి



వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ : సంప్రదాయాలు విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన, సామూహిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని వైయస్సార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి అన్నపూర్ణ శారద అన్నారు. గురువారం కళాశాలలో ఘనంగా కార్తీక వన సమా రాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వన సమారాధన కార్యక్రమంలో భాగంగా చెట్లకు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తి గీతాలు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భరణి నాద రెడ్డివిద్యార్థులకు, అధ్యాపకులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి రోటరీ క్లబ్‌లో కండక్ట్ చేసిన యూత్ యాక్ట్ విటీస్ 2025 లో ఎంజీఎం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సీనియర్ డ్రాయింగ్ కాంపిటీషన్లో టి. హర్షవర్ధన్ 10 వతరగతి క్లాస్ సెకండ్ ప్రైజ్ మెమెంటో, 2000 రూపాయలు కాష్ ప్రైజ్ గెలుచుకున్నాడు. అదేవిధంగా స్పీచ్‌లో ఉన్నతి సాయి 7 వతరగతి క్లాస్ జూనియర్స్‌లో ఫస్ట్ ప్రైజ్ గెలుచుకుంది. ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో జూనియర్స్ లో సెకండ్ ప్రైజ్ పర్నికా సంతోషిని 6 క్లాస్ గెలుచుకుంది. కన్సోలేషన్ ప్రైజ్ లో జూనియర్స్ లో వి.శశాంక్ 7 వతరగతి క్లాస్ సీనియర్స్ ఫ్యాన్సీ డ్రెస్‌లో మహవీన్ సుల్తానా 8 వతరగతి క్లాస్ కన్సిలేషన్ ప్రైజ్ గెలుచుకున్నారు. ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య అభినందిస్తూ ఇంకా మరెన్నో కాంపిటీషన్లో పాల్గొని మీయొక్క మేధా సంపత్తిని మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య, ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ నాయుడు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా దర్బార్

పెళ్లకూరు, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను త్వరగతిన పరిష్కారం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా దర్బార్ - ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నేడు మండలంలోని ఎంపీడీవో ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ సిహెచ్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ హాజరవుతారన్నారు. మండలంలోని 24 పంచాయతీల ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేడు జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని పిలుపు నిచ్చారు.

## భారీ కొండచిలువ హల్‌చల్.. కొట్టి చంపిన యువకులు



రామచంద్రపురం, మేజర్‌న్యూస్: మండలంలోని గంగిరెడ్డిపల్లి రైస్ మిల్ దగ్గర పది అడుగుల భారీ కొండచిలువ కలకలం సృష్టించింది. దీంతో కొండ చిలువను చూసిన స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. భారీ కొండచిలువను చూసి వారంతా భయభ్రాంతులకు గురయ్యారు. స్థానిక యువ కులు భయంతో కొండచిలువను కర్రలతో కొట్టి చంపారు. తరచూ కొండచిలువలు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరం



కార్వేటినగరం మేజర్‌న్యూస్: మండలంలోని కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం కార్వేటి నగరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు డాక్టర్ హేమశ్రీ ఆధ్వర్యంలో వనరబుల్ పాపులేషన్ అయినటు వంటి అబోవ్ 60 ఇయర్స్ ఏజ్డ్ పర్సన్స్, ఆల్కహాలిక్ పర్సన్స్, అలాగే బిపి, షుగర్ ఉన్నవాళ్లు, అలాగే బాడీ మాస్ ఇండెక్స్ బిలో 18 కంటే తక్కువ ఉన్నవాళ్లు వీరందరికీ వైద్య పరీక్షల నిమిత్తం ఎక్సే తీశారు. మధ్యాహ్నం సెషన్ ఆర్పే బీవీ పేట గ్రామపంచాయతీ నందు చివరగా నాలుగు గంటల 30 నిమిషాలకు 65 మంది ఎక్సే తీయించుకున్నారు. కార్యక్రమానికి సాయి శంకర్ రెడ్డి, సోమశేఖర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహించారు. అలాగే మనోహర్ ఎక్సరే టెక్నీషియన్, టిబి సూపర్వైజర్ పవన్, టిబి సూపర్వైజర్ తిరుమల, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల కోసం 15 ఏళ్ల ఎదురు చూడాలా..? ఇదేనా వైసీపీ కోరుకొనేది

- **పీపీపీ విధానంలో రెండేళ్లలో అందుబాటులోకి వస్తాయి**
- **స్వార్ధ ప్రయోజనాల కోసమే వైసీపీ అసత్యాలతో ప్రచారం**
- **ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీ నిర్మాణం, మెడికల్ సీట్ల విషయంలో నాటి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన విధానంలో వెళ్తే పది కాలేజీలు అందుబాటులోకి రావాలంటేనే 15 సంవత్సరాల సమయం పడుతుందని, అదే కూటమి ప్రభుత్వం ప్రకటించిన పీపీపీ విధానంలో అయితే రెండేళ్లలోనే 10 మెడికల్ కాలేజీలో అందు బాటులోకి వస్తాయని, రాష్ట్ర విద్యార్థులకు 220 మెడికల్ సీట్లు, ఇందులో 110 సీట్లు పేద, మధ్య తరగతి విద్యార్థులకు అదనంగా పెరుగుతాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టం చేశారు. పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటు లోకి తేవాలని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తుంటే.. వైసీపీ నాయకులు అబద్ధపు ప్రచారాలతో, కుట్రపూరితంగా, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఎమ్మెల్యే గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వార్థ రాజకీయాల కోసం వైకాపా చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ చేసినట్టు చేస్తే మెడికల్ సీట్లు పొందాలంటే 15 సంవత్సరాలు ఎదురు చూడాలని, 50 శాతం సీట్లు ప్రైవేటుకు పోగా, మరో 15 శాతం సీట్లు కేంద్రం కోటాలో ఇతర రాష్ట్రాలకు పోతాయని పీపీపీ విధానంలో అయితే కేంద్రం కోటా 15 శాతం ఇతర రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పనిలేదని, రెండేళ్లలోనే వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. పీపీపీ విధానంలో కాలేజీ యాజమాన్య హక్కులన్నీ ప్రభుత్వం ఆధ్వర్యం లోనే ఉంటాయని, రిజర్వేషన్లు ప్రభుత్వ నిబంధన ప్రకారం జరుగుతాయని, 33 ఏళ్ల తర్వాత వాటి నిర్వహణ కూడా ప్రభుత్వమే స్వాధీనం చేసుకుంటుందన్నారు. ఈ విధానంలో ఇప్పటికే పలు ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి గత జగన్ ప్రభుత్వం కేవలం రూ.1,550 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, ఈ నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందేనని, రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా 17 కళాశాలలు నిర్మించినట్లు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రం నుంచి ఎందుకు నిధులు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ లను ప్రభుత్వమే నిర్మిస్తే నిధుల కొరతతో సంక్షేమ పథకాలకు ఇబ్బంది అవుతుందని, ఇందుకోసమే ప్రభుత్వం సమర్థవంతమైన పీపీపీ విధానాన్ని ప్రవేశపెట్టిందని, కేవలం ప్రజలకు మంచి జరిగితే చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకులు స్వార్థపూరితంగా వ్యవహరిస్తూ.. సంతకాల సేకరణ పేరుతో అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రజలకు తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని ఆరోపించారు. కల్తీ మద్యంతో లక్షలాది మంది పేదల ఆరోగ్యాన్ని పాడుచేసిన నాటి వైసీపీ ప్రభుత్వం.. నేడు పేదలకు మంచి వైద్య విద్య, వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో తలపెట్టిన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. వైసీపీ కుట్ర రాజకీయాలను ప్రజలు నమ్మడం లేదనే విషయాన్ని ఆ పార్టీ నాయకులు గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో స్వర్ణాంధ్రను సాధించుకొని ఆంధ్రప్రదేశ్ ను దేశం లోనే అగ్ర రాష్ట్రంగా నిలబెడతామన్నారు.

## 16 న చిత్తూరు తాలూకా ఏపీ ఎన్జీవో ఎన్నికలు నిర్వహణ

- ఎన్నికల అధికారి ఎస్. మురళీమోహన్

చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్: చిత్తూరు తాలూకాకు సంబంధించి ఏపీ ఎన్జీవో ఎన్నికలు ఈ నెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు చిత్తూరు ఎన్జీవో అతిథి భవనం నందు జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల అధికారి ఎస్. మురళీమోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున చిత్తూరు తాలూకాకు సంబంధించినటువంటి చిత్తూరు హెడ్ క్వార్టర్స్‌తో పాటు జీ.డి. నెల్లూరు, పెనుమూరు, పూతలపట్టు, గుడిపాల మండలములో పని చేయుచున్న ఉద్యోగులు మహిళా ఉద్యోగులు అందరూ పాల్గొని ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేల అందరు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## బెల్లకోగిలలో గ్రామ కంఠం భూముల నివాసితులతో గ్రామసభ

- గ్రామకంఠం నివాసితులకు భూ-హక్కు యాజమాన్య పత్రాల మంజూరు : ఎంపీడీవో ఏపిఆర్ కుమార్



శాంతిపురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని 35 గ్రామాలలోని సుమారు 151 ఎకరాల గ్రామ కంఠం భూములలో నివాసం ఉంటున్న 7485 మందికి భూ-హక్కు యాజమాన్య పత్రాలు జారీ చేయుటకు చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో ఏపిఆర్.కుమార్ తెలిపారు. అనికెర గ్రామపంచాయతీలోని బెల్లకోగిల స్వామిత్వ గ్రామంలో గ్రామ కంఠం భూముల నివాసితులలో ఏర్పాటు చేయబడిన గ్రామసభలో ఎంపీడీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో సుమారు 151 ఎకరాల్లో గ్రామకంఠం భూములలో స్థిర నివాసం ఏర్పరుచుకుని అనేక సంవత్సరాలుగా జీవిస్తున్నటువంటి వారికి వారు అనుభవిస్తున్నటువంటి స్థలములను సర్వే చేసి రికార్డులను పరిశీలించి, గ్రామ సభల ద్వారా ప్రజల సమక్షంలో అర్హులను నిర్ధారించి వారికి ప్రభుత్వం ద్వారా భూ-హక్కు యాజమాన్య పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఇప్పటికే సర్వే, డి-మార్కేషన్ పూర్తికాబడి గ్రామసభలు జరుగుతున్నాయని, సదరు గ్రామసభలు 22-11-2025 నాటికి పూర్తవుతుందని కనుక ప్రజలు అందుబాటులో వుండి ఏవైనా అభ్యంతరాలుంటే అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.పి.ఆర్.కుమార్, పంచాయతీ కార్యదర్శి వనిత, సర్పంచ్ మునెమ్మ, శంకరప్ప టిడిపి అధ్యక్షుడు మునిరత్నం రమేష్ సచివాలయ సిబ్బంది రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ప్రైవేట్ వైద్య కళాశాలల నిర్వహణపై వైసీపీది తప్పుడు ప్రచారం

-డాక్టర్ కోడిగంటి శ్రీధర్




తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంపై వైసీపీ వారుప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,కొత్త వైద్యశాలలపై ప్రైవేటీకరణ అనే పదంతో భయాన్ని కలిగిస్తున్నారని బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్,శ్రీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కొడగంటి శ్రీధర్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఇది ప్రైవేటీకరణ కాదని, ప్రైవేట్ ప్రజా భాగస్వామ్యంతో వైద్యశాలలు శరవేగంగా అభివృద్ధి చెందటానికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల భూమి యజమాన్యం నియంత్రణ అనే అంశం ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని,ప్రైవేటు సంస్థకు కేవలం నిర్మాణం పరికరాల ఏర్పాటుకు మాత్రమే కొంతకాలం వరకు పరిమితం ఉంటుందని, కొన్ని సంవత్సరాల తర్వాత ప్రభుత్వానికి తిరిగి సదరు ఆస్తులు అప్పగించబడతాయని ఆయన వివరణ ఇచ్చారు. సదరు వైద్యశాలల్లో 70 శాతం పడకలు పూర్తిగా ఉచితంగా ఉంటాయని, 30 శాతం పడకలకు మాత్రమే చార్జీలు వర్తిస్తాయని,ప్రతి వైద్యశాలకు 150 ఎంబీబీఎస్ సీట్లు,24 పీజీ సీట్లు కాగా మొత్తం 1500 ఎంబీబీఎస్, 240 పీజీ సీట్లు,వీటిలో 50 శాతం ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయని, ఎస్సీ ,ఎస్టి,బిసి, ఇడబ్ల్యూఎస్ వారికి యధావిధిగా కల్పించబడే విధంగా కొనసాగుతాయని తెలియజేశారు. ఈ అంశం పైన వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఎప్పటికీ నమ్మరాదని, ప్రజలే వాళ్లకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు లక్ష్మణ్, దాము రాయల్,అనిల్ కుమార్ రెడ్డి,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో టిడ్కో చైర్మన్

శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ఆయనకు స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, జయప్రకాష్, విజయ్, గరికపాటి చంద్ర, కవిత, ఢిల్లీ బాబు, రాఘవ, జానీ, బద్రి, లీలాధర్, చిరంజీవి, రఘు, పాల్గొన్నారు.



# అన్న ప్రసాదాల తయారీకి మరింత నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

## రైస్ మిల్లర్లతో సమావేశంలో టీటీడీ అదనపు ఈఓ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని అన్న ప్రసాదాల తయారీకి మరింత నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి రైస్ మిల్లర్లను కోరారు.పద్మావతి విశ్రాంతి గృహంలోని సమావేశ మందిరంలో ఆయన గురువారం రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. **సమావేశంలోని ముఖ్యాంశాలు...** ఏపీ, తెలంగాణ రైస్ మిల్లర్ల అసోసియేషన్ పర్యవేక్షణలో నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా టీటీడీకి బియ్యం సరఫరా అయ్యేలా చర్యలు. తద్వారా టీటీడీకి మరింత రుచికరమైన అన్న ప్రసాదాలు అందించేందుకు అవకాశం.బియ్యం శాంపిల్‌ను తీసుకుని ఉడికించిన తర్వాత క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే అన్న ప్రసాద వినియోగానికి అనుమతించాలని సంబంధిత అధికారులకు ఆదేశం. రైస్ మిల్లర్లు బియ్యం సరఫరాపై నెలవారీ షెడ్యూల్ టీటీడీ అధికారులకు అందజేయాలి. తద్వారా అధికారులు భక్తుల అవసరాల మేరకు ప్రణాళికాబద్ధమైన ఏర్పాట్లు చేసుకునే అవకాశం. టీటీడీలో ప్రతిరోజూ తిరుమల, తిరుచానూరుతో పాటు ఇతర స్థానిక ఆలయాల్లో ప్రసాదాల తయారీకి 20 వేల కేజీల బియ్యం వినియోగం. టీటీడీకి 60:40 నిష్పత్తిలో ఏపీ, తెలంగాణ నుండి రైస్ మిల్లర్ల బియ్యం సరఫరా.ప్రతినెలా రైస్ మిల్లర్లతో వర్చువల్ సమావేశం, మూడు నెలలకు ఒకసారి నేరుగా సమావేశం నిర్వహించాలని అధికారులకు ఆదేశం.శ్రీవారి సేవకుల ద్వారా ఇకపై ప్రతి నెలా అన్న ప్రసాదం నాణ్యతపై సర్వే. భక్తుల అభిప్రాయాలను అనుసరించి బియ్యం నాణ్యత పెంచేలా చర్యలు. **టీటీడీలో కోల్డ్ స్టోరేజ్ అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్...** రైస్ మిల్లర్లతో సమావేశం అనంతరం గుబ్బా కోల్డ్ స్టోరేజ్ ఇన్ ఫ్రా సంస్థ ప్రతినిధులు టీటీడీ లోని కోల్డ్ స్టోరేజ్ విభాగం ఆధ్వ కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాన్ని అభివృద్ధి చేసే అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. దీనిపై అధ్యయనం చేయడంతో పాటు స్టేట్ వేర్ హౌజ్ కార్పోరేషన్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, సీఎఫ్టీఆర్ఐ సహకారంతో టీటీడీలో సరుకుల నిల్వపై మరింత మెరుగైన సౌకర్యాలు రూప కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం చారు. ఈ సమావేశంలో అన్న ప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, వేర్ హౌజ్ డిప్యూటీ ఈఓ పద్మావతి, ప్రొక్యూర్ మెంట్ విభాగాధిపతి ఉమా శంకర్, శ్రీవారి ఆలయ పోటు ఏఈవో మునిరత్నం, క్యాటరింగ్ స్పెషల్ ఆఫీసర్ శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గురుదక్షిణామూర్తికి విశేష పూజలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణామూర్తికి చందన, తైలాలు, క్షీరోధకాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరణలు చేశారు. హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పార్థసారథి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని గురువారం ఉదయం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దర్శించుకున్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3 లక్షల గృహాలకు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆ గృహవాసులందరినీ భగవంతుడు చల్లగా చూడాలని



ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పెట్టుబడులు సమకూర్చడం, ప్రతి ఒక్కరికీ ఉద్యోగావకాశాలు కల్పించడం, ప్రతి ఇంటి నుండి ఒక్క పారిశ్రామిక వేత్తను తయారు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించి, మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వీరందరికీ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ కలగాలని మంత్రి ఆకాంక్షించారు.

# శివుని సేవలో ఉత్తరప్రదేశ్ ఎంపీ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:**

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎంపీ హరీష్ ద్వివేది గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఎంపీకి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు మృత్యుంజయ మండపంలో స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేదపండితుల ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఏపీ ఆర్వో రవి పాల్గొన్నారు.



# వీసీ జిఎస్ఆర్ కృష్ణమూర్తితో శ్రీహరిరావు భేటీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తితో ఫౌండేషన్ ఫర్ సైంటిఫిక్ రీసెర్చ్



అండ్ టెక్నాలజికల్ ఇన్నోవేషన్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ రీసెర్చ్ సైంటిస్ట్ ప్రొ.శ్రీహరిరావు భేటీ అయ్యారు. ఈ మేరకు గురువారం ప్రొఫెసర్ శ్రీహరిరావు వీసీని మర్యాదపూర్వకంగా కలిశారు. వీసీ సంస్కృతంలో సైంటిఫిక్ అండ్ రీసెర్చ్ అంశాల్లో ఎటువంటి పురోగతిని సాధించవచ్చు అంశంపై చర్చించారు. అలాగే వివిధ అకాడమిక్ యాక్టివిటీస్, అకాడమిక్ ఇన్నోవేషన్ పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ఇందులో విశ్వవిద్యాలయం ఐ.క్యూ.ఎ.సి.డైరెక్టర్ ప్రొ.సతీష, పి.ఆర్.ఓ రమేష్ బాబు, ఓ.ఎస్.డి రఘునందన్ ఉన్నారు.

# పేదల పాలిటి పెన్నిధి.. ముఖ్యమంత్రి సహాయ నిధి

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**18 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎంపీ దగ్గుమళ్ళ**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి.. పేదల పాలిట పెన్నిధిగా నిలుస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఆపదలో ఉన్న ఆప్తులకు ఈ విధంగా ఆపన్న హస్తాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు. పేదలకు చేయూతనివ్వడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆయన తెలియజేశారు. చిత్తూరులోని పార్లమెంటు కార్యాలయంలో గురువారం సుమారు 18మంది బాధితులకు రూ.10,89,041 చెక్కులను విడి విడిగా అందించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆయన మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఇప్పటికే ఎంతోమంది ఆప్తులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తోడ్పాటునందించ చడం జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒవరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. తాజాగా సుమారు 18మంది బాధితులకు విడివిడిగా 10,89,041 రూపాయల చెక్కులను అందించి, వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవడం సంతృప్తినిచ్చింద న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతిగా పనిచేస్తూ.., వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బాటలో నడుస్తూ.. తాను కూడా ప్రజాసేవే పరమావధిగా భావించి,.. తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు వివరించారు. చెక్కులు అందుకున్న బాధితులు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## శ్రీకాళహస్తిలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 68 వవారం డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, డాక్టర్ నక్క ప్రసాద్, మహేష్, భాను ప్రకాష్, ప్రదీప్ కుమార్, నవీన్, ముని చంద్ర, రాజా, చందు, చెంబెటి జానీ, యాసిన్ భాష, గోపి వీర మహిళలు బత్తెమ్మ, శకుంతలమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కె. ప్రతిభగాంధీ జె. హేమ ప్రసాద్ వీరి వివాహ



దినోత్సవ సందర్భంగా వృద్ధాశ్రమం నందు కేకు కట్ చేసి, స్వీట్, అన్నదానం పండ్లు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం కార్వేటినగరం మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ మరియు ఎంపీటీసీ వెంకటేష్, వైసిపి సాయిరాయల్ వైసీపీ లీడర్, కట్లరవిరెడ్డి, దొరబాబు, గౌతమ్ రాజు, వృద్ధులు ,ప్రకాష్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎన్ఆర్ఐ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** ఆర్. కె విబి. పేట గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం రాజ్ టీవీ రిపోర్ట్ సాంబశివ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జర్నలిస్ట్ సాంబ శివ కుటుంబంకు ఎన్ఆర్ఐ అయ్యప్ప మిత్రబృందం (అమెరికా) రెండు లక్షలు ఆర్థిక సహాయాన్ని ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న ఎన్ఆర్ఐ అయ్యప్ప వారి మిత్ర బృందం మానవతా దృక్పథంతో స్పందించి వారి కుటుంబంకు ఆర్థికంగా సహాయం చేయాలి అని తలచి రూ. 2,16,000లు వారి కుటుంబ సభ్యులకి మామ ఉపాధ్యాయులు గోవర్ధన్ శెట్టి ద్వారా రిపోర్ట్ సాంబ శివ భార్యకు ఈ మొత్తంను వారి కర్మ క్రియలు సందర్భంగా అందించారు. ఈ కార్యక్రమంలో లోకనాథ్ రెడ్డి, చంద్ర మౌళిరెడ్డి, నంద కుమార్ రెడ్డి హేమంత్ కుమార్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతమైన కోటి సంతకాల కార్యక్రమం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలంలోని కర్లపూడి, తిమ్మనాయుడుపాలెం, వెంకనపాలెం పంచాయతీల కోటి సంతకాల సేకరణ కార్యక్రమంజరిగింది. ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెరిగ మురళీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించామన్నారు. కోటమండలం కర్లపూడి, తిమ్మనాయుడుపాలెం, వెంకన్నపాలెం గ్రామంలో పంచాయతీలకు ఈ సంబంధించి కోటి సంతకాల సేకరణ. రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. పేద విద్యార్థులకు మెడిసిన్ చదివే కలను కలగానే మిగిల్చేందుకు చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీ లను దుర్మార్గంగా ప్రైవేటుపరం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కేవలం 6000 కోట్లతో పూర్తయి మెడికల్ కాలేజీ లను నిర్మించలేమని లక్షల కోట్లు అప్పు చేస్తున్నారని దానిలో కొంత భాగం మెడికల్ కాలేజీకి వెచ్చించి పూర్తి చేయాల్సింది పోయి దుర్మార్గమైన ఆలోచనతో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం మంచి పద్ధతి కాదని శతోపలికారు. పేదలకు తక్కువ ఖర్చుతో డాక్టర్లుగా తీర్చిదిద్దేందుకు



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చి చరిత్ర సృష్టించారు. 2029 లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని అప్పుడు ప్రైవేటుపరమైన కాలేజీలను వైఎస్ఆర్సిపి గవర్నమెంట్ ప్రభుత్వంలో విలీనం చేసుకుని పేదలకు తక్కువ ఖర్చుతో వైద్య విద్యను అందిస్తామని ఆయన అన్నారు. అనంతరం మురళీధర్ నీను ప్రజలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంపత్ కుమార్ రెడ్డి,కర్లపూడి సర్పంచ్ సన్నారెడ్డి చెంచు రాఘవ రెడ్డి,యరటపల్లి మధుసూదన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువత ఉపాధ్యక్షులు సాయి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం నాయకులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇమామ్, మౌజన్ ల గౌరవ వేతనాల కోసం రూ.90 కోట్లు మంజూరు చేసిన శుభ సందర్భంగా కార్వేటినగరం మండలం ముస్లిం మైనారిటీ సోదరులు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో 90కోట్లు విడుదల చేస్తూ, ఇమామ్‌కి నెలకు 10000 రూపాయలు మౌజన్ 5000 రూపాయలు చొప్పున గౌరవ



వేతనాలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలతోపాటు 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు మంజూరు చేసిందని ,మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నారని అన్నారు, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్‌కి, గంగాధర నెల్లూరు నియోజక వర్గం శాసన సభ్యులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం.థామస్‌కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్వేటినగరం పట్టణం జామియా మస్జిద్ ఇమామ్, మరియు మౌజన్, అబ్దుల్ రెహ్మాన్,ఢంకా నియాజ్,యాకూబ్ ఖాన్, సాజిద్ బాషా,షేక్ సందాని,ఫయాజ్,ఖలందర్,ఇర్ఫాన్ బాషా,జమాల్ బాషా తదితరులు పాల్గొన్నారు....

## చిన్న హరిజనవాడలో సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ చిన్న హరిజనవాడలో సిమెంట్ రోడ్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఆ గ్రామానికి చెందిన మురళీమోహన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామము ప్రజలు గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో మా యొక్క గ్రామానికి సిసి రోడ్డు చాలా పాడయింది. కావున సిసి రోడ్డు మంజూరు చేయాలని అప్పుడున్న మంత్రి నారాయణస్వామి కి, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మకి ఎన్నోసార్లు అర్జీ పెట్టుకున్న ఫలితం లేకపోయిందన్నారు. అప్పుడున్న ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకి. అలాగే మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ చిన్న హరిజనవాడ గ్రామానికి ఒక సిసి రోడ్, డ్రైనేజ్ కాలువ సమస్య ఉన్నదని ప్రచారంలో భాగంగా తెలియపరచి, అధికారం వచ్చిన వెంటనే గ్రామ ప్రజలు అర్జీ పెట్టుకున్నారు. వెంటనే స్పందించిన నిర్మాణానికి సంబంధించి నిధులు కేటాయించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ గ్రామ ప్రజలు స్థానిక నాయకులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలుపుకున్నారు.



# సరస్వతి శిశు మందిర్‌లో విద్యార్థులకు బహుమతులు పంపిణీ

గూడూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. గురువారం లయన్స్ అధ్యక్షులు అక్కన రమణయ్య ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. లయన్ వాకాటి రామ్మోహన్ రావు దాతృత్వంతో జోన్ చైర్మన్ ఎంజెఎఫ్, ఐ ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే పట్టణంలో రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముతున్న పేద మహిళకు 2000 రూపాయలు విలువచేసే గొడుగును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ రవి చంద్రారెడ్డి, ట్రెజరర్ వీరేంద్రనాథ్, మదనమేటి రమణయ్య, రూపేష్ రెడ్డి, డాక్టర్ చంద్రహాస్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏనుగుల దాడిలో రైతు కిట్టయ్యను కోల్పోవడం బాధాకరం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఏనుగుల దాడిలో రైతు కిట్టయ్యను కోల్పోవడం బాధాకరమని



ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పీ.ఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీని వాసులు అన్నారు. కుప్పం మండల పరిధిలోని ఉర్ల ఓబనపల్లి పంచాయతీలోని కుర్మానపల్లి, మల్లికుంట గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. బుధ వారం రాత్రి గ్రామం పరిస రాల్లోకి అడవి ఏనుగులు ప్రవేశించి, పంట పొలాల్లో కాపలా కాస్తున్న రైతు కిట్టప్పపై దాడి చేశాయి. దురదృష్టవశాత్తు ఆ దాడిలో కిట్టప్ప మృతి చెందారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూఏపీ ఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పీ.ఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు ఎం.రాజగోపాలులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించండి

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి 220 కెవి విద్యుత్ కేంద్రంలో 100 ఎంవీఏ నుంచి 160 ఎంవీఏ ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం పెంచే పనులు జరుగుతున్నాయని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కే.శ్రీనివాసన్ తెలిపారు. ఈ నెల 13 నుంచి డిశెంబరు 27 వరకు 220కేవ ఏపీ ట్రాన్స్కో నగరి విద్యుత్ ఉపకేంద్రంలో 100 ఎంవీఏ నుంచి 160 ఎంవీఏ ట్రాన్స్ పార్మర్ సామర్థ్యం పెంచే పనులు చేపడుతున్నారు. దీనితో విద్యుత్ ఉప కేంద్రం సామర్థ్యం 300 ఎంవీఏ నుంచి 360 ఎంవీఏ 31 పెరుగుతుంది. ఈ నేపద్యంలో అత్య వసర పరిస్థితుల్లో నగరి, నాగలాపురం, పుత్తూరు, కొత్తపల్లి మిట్ట, పచ్చికాపల్లం. పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఈ విష యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## పరీక్ష ఫీజులు కట్టించుకోకుండా వేధిస్తున్న ప్రిన్సిపాల్ తీరుపై నేడు విద్యార్థులు ధర్నా

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ద్వితీయ



సంవత్సరం, చివరి సంవత్సరం విద్యార్థుల పరీక్ష ఫీజులను కట్టించుకోకుండా వేధిస్తున్న ప్రిన్సిపాల్ తీరుపై కళాశాల ఆవరణ రోడ్డుపై శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు విద్యార్థులు ప్రకటనలో తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం పార్టీ తమ మద్దతును తెలిపింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ మీడియా సమావేశం నిర్వహించారు.సమావేశంలో నాయకులు మెలుగు రమేష్ మాట్లాడుతూ సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ద్వితీయ మరియు చివరి సంవత్సరం విద్యార్థుల పరీక్ష ఫీజులను కట్టించుకోకుండా వేధిస్తున్న ప్రిన్సిపాల్ తీరు ఖండించదగ్గ విషయమని మండిపడ్డారు.

## దివ్యాంగులు సదరం స్లాట్ బుకింగ్ సద్వినియోగం చేసుకోండి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలంలో దివ్యాంగులు వైకల్య నిర్ధారణకు ఈ నెల



శుక్రవారం నుండి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభించ చున్నట్లు పుట్టినరోజు మండలం ఎంపీడీవో సురేందర్ నాథ్ ఒక ప్రకటనల తెలిపారు . ఈ సందర్భంగా సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టర్ తెలిపారు. తొట్టంబేడు మండలం లో అర్హులైన దివ్యాంగులు నవంబరు, డిశంబరు నెలలకు సంబంధించి మీయొక్క గ్రామసచివాలయాలు నందు స్లాట్‌లు బుక్ చేసుకోవచ్చునని తెలియజేశారు. అర్హులైన దివ్యాంగులు ఈ సదవకాశాన్ని సద్వి నియోగించుకొని సదరం సర్టిఫికెట్ తీసుకొంటే తద్వారా వికలాంగులు పెన్షన్ పొందుటకు ఉపయోగపడుతుందని కూడా మండల ప్రజలకు తొట్టంబేడు ఎంపీడీవో తెలియజేశారు.

## ఎమ్మెల్యే విజయశ్రీని సన్మానించిన టీడీపీ నేత

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలను టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి సన్మానించారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన సూళ్లూరుపేట నియోజకవర్గం క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు,గ్రామ పార్టీ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలకు తెలుగుదేశంపార్టీ నాయకులు కట్టా వెంకటరమణా





రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మ ణ్యం కుమార్తె ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులను సమన్వయపరిచి పార్టీ ప్రతిష్టతకు విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు గ్రామ పార్టీ అధ్యక్షులను ప్రమాణ స్వీకారం చేయించడం అభినందనీయమన్నారు.

## బార్ అసోసియేషన్ తీర్మానంను వక్రీకరించారు

బార్ అసోసియేషన్ కార్యవర్గం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు బార్ అసోసియేషన్‌లో జరిగిన అంతర్గత విషయాలను, తీర్మానాలను కొందరు వాస్తవాలను వక్రీకరించి మీడియా మిత్రులకు అందజేశారని, అందులో వాస్తవం సుదూరంగా ఉందని పలమనేరు బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యు లు ఖండిస్తూ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాస్తవంగా మంగళవారం బార్ అసోసియేషన్ సభ్యులు సమావేశమై తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యుడు ఏ. రాజశేఖర్‌పై పుత్తూరు కోర్టు ఆవరణలో జరిగిన హత్యాయత్నంపై చర్చించి తీవ్రంగా ఖండించడం జరిగింది. సదరు సంఘటనపై ఖండిస్తూ తీర్మానించిన అనంతరం ఒక బార్ సభ్యుడు ఒక కోర్టు కానిస్టేబుల్ వ్యవహారంపై చర్చించాలని కోరారు. సదరు విషయంపై చర్చించి కోర్టు కానిస్టేబుల్ విషయంపై స్థానిక డిఎస్పికి ఒక తీర్మానం ద్వారా అందజేయాలని నిర్ణయించా ము. ఆ ప్రకారం సభ్యుల ఏకాభిప్రాయంతో ఒక తీర్మానాన్ని ఆమోదించాము. సదరు బార్ అసోసియేషన్ తీర్మానం ను బుధవారం అనగా ఈరోజు స్థానిక డిఎస్పికి అందించి సమస్యపై ఆయనతో చర్చించాలని తీర్మానించాం. అయితే కొందరు పైవిషయాలను వక్రీకరించి ప్రింట్, సోషల్ మీడియా మిత్రులకు అందజేయడం ఆ వార్తలు వైరల్ అవ్వడంతో బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా మనస్తాపం చెంది సదరు వక్రీకరణ విషయంను ఖండిస్తున్నాం. ఒకరిద్దరూ న్యాయవాదులు ఒకరిద్దరూ కోర్టు కానిస్టేబుల్స్ మధ్య జరిగిన వ్యవహారాలను మొత్తం బార్‌అసోసియేషన్ సభ్యులకు పోలీసు వ్యవస్థకు మధ్య దూరాన్ని పెంచడానికి కొందరు ప్రయత్నించారని స్పష్టం అవుతోంది. ఇందులో కార్యవర్గ సభ్యుల ప్రమేయం కానీ అందరు న్యాయవాదులు ప్రమేయం కానీ లేదని స్పష్టం చేస్తున్నాము. ఈ మేరకు బుధవారం స్థానిక డిఎస్పీ డేగల ప్రభాకర్ ను కలిసి బార్ అసోసియేషన్ లో తీర్మానం చేసిన కాపీలను అందజేసి వాస్తవాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్, కార్యదర్శి బర్కత్ బి, ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, వి.చంద్రశేఖర్, సహ కార్యదర్శి జి.ఆ జి.ఆర్. రవి, స్పోర్ట్స్ కార్యదర్శి రంజిత్ షా, న్యాయవాదులు కె.జగదీష్ కుమార్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## 16న పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ఆలయంలో నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలకు నవంబరు 16వ తేదీ అంకురార్పణ జరుగనుంది. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు లక్ష కుంకుమార్చన నిర్వహిస్తారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షాబంధనం, సేనాధిపతి ఉత్సవం, యాగశాలలో అంకురార్పణ కార్యక్రమాలు చేపడతారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు ధ్వజస్తంభ తిరుమంజనం, అలంకారం, ఉదయం 9.15 నుండి 9.30 గంటల మధ్య ధనుర్ లగ్నంలో ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమ వుతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.

## విద్యుత్ సరఫరా, సమస్యలపై దృష్టి సారించాం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** విద్యుత్ సరఫరా సమస్యలపై విద్యుత్ శాఖ దృష్టి సారించి నట్టు సత్యవేడు విద్యుత్‌శాఖ ఏఈ వాసుదేవయ్య చెప్పారు.



గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లా డుతూ తిరుపతి ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ ఆదేశాల మేరకు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామ న్నారు. ఇందులో భాగంగానే విద్యుత్ శాఖ పరిధిలో పనిచేస్తున్న అన్నిస్థాయిల్ల అధికారులు నేరుగా విని యోగదారులతో మొబైల్ ద్వారా మాట్లాడి సమస్యలను తెలుసుకుంటారన్నారు. ఈ నేపథ్యంలో వారంలో సోమవారం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జేఎల్ఎం, ఏఎల్ఎం సిబ్బంది పదిమంది వినియోగదారులకు ఫోన్‌చేసి విద్యుత్ సమస్యలపై ఆరా తీయాల న్నారు. శుక్రవారం విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 30మంది వినియోగ దారులతో మాట్లాడి సమస్యలను ఆరా తీయాలన్నారు.శనివారం పుత్తూరు ఈఈ ఆశీర్వాదం మొబైల్ ఫోన్ ద్వారా 40మంది విద్యుత్ వినియోగదాలతో ఇంటరాక్ట్ అయ్యి విద్యుత్ సరఫరా, సమస్యలను తెలుసుకోవాలన్నారు. వారం పాటు వినియో గదాల నుంచి వచ్చిన సమస్యలను క్రోడీకరించి నివేదికను విద్యుత్ శాఖ ఉన్నతాధికా లకు పంపుతామన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు వంటివి తెలుసుకొని సమ స్యను పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

## రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలికి శుభాభినందనలు తెలిపిన బిజెపి నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నియమితులైన నిషిదా రాజు కి గురువారంహృదయపూర్వక శుభాభినందనలు తెలియజేసిన పుంగనూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు యం జగదీష్ రాజు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మల్లికా రాణి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెద్దమటం బాబు సీనియర్ నాయకులు టీవీఎస్ ప్రసాద్, చంద్రశేఖర్ రాజు, అరవ పల్లి వెంకటరెడ్డి, ఉమా శంకర్, దిలీప్, రమేష్ పాల్గొన్నారు.



# బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో వరద బాధితులకు రూ.10 లక్షల సాయం

**సుమారు రూ.4.50 లక్షల విలువగల ఎల్.ఈ.డి బల్బులు, దుప్పట్లు, టేబుల్ ఫ్యాన్లు అందజేసిన శ్రీ సిటీ**

**బాధితులకు సహాయ సహకారాలు అందించిన సంస్థల వారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**




**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఇటీవల ముంథా తుఫాన్ కారణంగా కేవీబీపురం మండలంలో రాయలచెరువు ఆనకట్ట తెగిపోవడం వల్ల సంభవించిన తీవ్రమైన వరద కారణంగా నష్టపోయిన గ్రామాలలోని బాధిత కుటుంబాలకు సహాయంగా శ్రీ సిటీలోని బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ తమ సామాజిక బాధ్యతలో భాగంగా రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ కి చెక్కును బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ హెచ్.ఆర్. అల్తాఫ్ అందించారు. అలాగే ఈ చెక్కుతో పాటు అదనంగా బాధిత ప్రాంతాల వారికి సుమారు రూ. 4.50 లక్షలు విలువగల 1200 ఎల్ఈడి బల్బులు, 750 దుప్పట్లు, 75 టేబుల్ ఫ్యాన్లను శ్రీ సిటి సిబ్బంది అందించారు. అలాగే శ్రీ సిటీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివిధ పరిశ్రమల ద్వారా మరిన్ని సామగ్రి సమీకరించడం జరుగుతున్నదని ఈ సహాయం త్వరలోనే బాధిత ప్రాంతాలకు పంపిణీ చేసి, కొనసాగుతున్న పునరావాస పునర్నిర్మాణ కార్యక్రమాలకు మద్దతు అందించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముంథా తుఫాన్ కారణంగా నష్ట పోయిన బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి చొరవ చూపిన బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ వారికి అలాగే ఎలక్ట్రానిక్ పరికరాలను పంపిణీ చేసిన శ్రీ సిటీ యాజమాన్యానికి వారి వంతుగా సహాయ సహకారులు అందించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఆలోచనతో రండి.. అవకాశాలను అందిపుచ్చుకోండి..

**రాష్ట్ర ఎమ్మెస్ అమ్మి కార్పొరేషన్ డైరెక్టర్ చినబాబు**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం: ఆలోచనతో రండి.. అవకాశాలను అందిపుచ్చుకోండని రాష్ట్ర ఎమ్మెస్ అమ్మి కార్పొరేషన్ డైరెక్టర్ మురళీ మోహన్ అలియాస్ చినబాబు యువతీ యువకులకు పిలుపునిచ్చారు. చినబాబుకు పార్టీ పదవి రావడంతో మండలంలోని తన స్వగ్రామమైన కమ్మపల్లిలో గురువారం ఆయన్ని యువత, పెద్దలు, గ్రామస్తులు ఘన సన్మానం చేశారు. ఈ క్రమంలోనే పుష్పగుచ్ఛాలను అందించి, దుశాలవలతో సన్మానించి, అభినందించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెస్ ఎంఇ లో ఎమ్మెస్సార్ మీ కార్పొరేషన్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతీ, యువకులు స్వచ్ఛందంగా కుటీరం పరిశ్రమలు స్థాపించడానికి మంచి అవకాశాలు ఉన్నాయని, యూటీవోకులు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉమ్మడి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువతీ, యువకులను ప్రోత్సహించాలని అవకాశాలు కల్పిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని మోహన్ బాబు, పాలడుగు సాయి, నరేష్, నీలకంఠచౌదరి, చరణ్ లక్ష్మీపతి, జెడి జగన్ రాయల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కి కృతజ్ఞతలు తెలిపిన కరుణ



**నగరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మొదిలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన నగరి మున్సిపాలిటీ కు చెందిన ఎస్. ముత్తయ్య(కరుణ) తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌ని కలిసి ధన్యవాదములు తెలిపి ఘనంగా సన్మానించారు.

## వృక్షాలే ప్రాణికోటికి జీవనాధారం..

**– బృందావన్ సీనియర్ సెకండరీ స్కూల్ వ్యవస్థాపకులు శైలజ కుమారి**







**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** వృక్షాలే ప్రాణికోటికి జీవనాధారమని బృందావన్ సీనియర్ సెకండరీ స్కూల్ వ్యవస్థాపకులు శైలజ కుమారి తెలిపారు. గురువారం నగరంలోని స్థానిక సంతపేట నందు గల బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాల నందు ముందస్తు బాలల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులకు పుష్పాలు మిఠాయిలు అందజేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పాఠశాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శైలజ కుమారి మాట్లాడుతూ భారత ప్రథమ ప్రధాని కీర్తిశేషులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని, నేటి బాలలే రేపటి పౌరులు అని దేశ భవిష్యత్తు పై ఆధారపడి ఉందని తెలిపారు. అనంతరం కార్యక్రమాన్ని పాఠశాల ప్రార్థన మందిర ఆవరణంలో పూజా కార్యక్రమంతో ప్రారంభమై పిల్లలు అనేక రకాలైన మొక్కల వేషధారణలో, మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ నృత్యాలు, పాటలతో అలరించారు, చక్కని వేషధారణలో ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను, పోటీలు పాల్గొన్న విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ శాఖ పూర్తి సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో సినీనటి స్నేహ



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** ప్రముఖ సినీ నటి స్నేహ గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన స్నేహకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక రాహుకేతు పూజల అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయ మండపంలో ఆమెకు స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఏపీ ఆర్వో రవి పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపి బలోపేతానికి కృషి చేయాలి



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలం ఉనిసిగానిపల్లి గ్రామ పంచాయతీలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కమిటీల సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఆర్ ఆర్ చంద్రప్ప, ప్రధాన కార్యదర్శి గా ఎస్.వి. శివ శంకర్,యూత్ అధ్యక్షులుగా బి. మునెప్ప, సోషియల్ మీడియా కన్వీనర్ గా ఎం. సుబ్రమణ్యం ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారని వైసీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో వైఎస్సార్సీపి బలోపేతానికి నేతలు, కార్యకర్తలు కృషిచేయాలని అన్నారు. పార్టీలో కష్టపడే వారికి తగినగుర్తింపు లభిస్తుందన్నారు.

## ప్రతి ఒక్కరూ పొదుపు పట్ల అవగాహన పెంచుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పొదుపు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని చవట గుంట పిఎసిఎస్ అధ్యక్షులు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. సహకార సంఘాలు ఆత్మ నిర్భర్ భారత్ ను సాధించడంలో ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడతాయన్నారు. శుక్రవారం నుంచి సహకార 72వ వారోత్సవాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చిత్తూరు డిసిసిబి సరికొత్తగా సహకార రికరింగ్ డిపాజిట్ స్కీం విడుదల చేశారన్నారు. సాధారణ ఆర్డిలాగా ఒకే మొత్తంలో నెల నెల పొదుపు చేయవలసిన అవసరం లేకుండా వంద రూపాయలతో ప్రారంభించి ప్రతినెల ఎంతైనా ఆర్డి పొదుపు చేయవచ్చునన్నారు. ఈ స్కీం ద్వారా సాధారణ ప్రజలకు 7.75 శాతం మరియు సీనియర్ సిటిజనులకు 8.25 శాతం వడ్డీ లభిస్తుందని పచ్చికాపలం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సురేష్ బాబు తెలిపారు.

## పోషకాహారంతోనే పిల్లల శారీరక ఎదుగుదల

**టాటా చారిటబుల్ ట్రస్ట్ న్యూట్రిషన్ అసోసియేటర్ సుప్రియ**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పోషక ఆహారంతోనే పిల్లల శారీరక ఎదుగుదల సాధ్యమవుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు టాటా చారిటబుల్ ట్రస్ట్ న్యూట్రిషన్ పోగ్రామ్ అసోసియేటర్ సుప్రియ చెప్పారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన అంగన్వాడీ కార్యకర్త సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా సుప్రియ మాట్లాడుతూ తమ చారిటబుల్ ట్రస్ట్ అంగన్వాడి కేంద్రాల్లో పోషక ఆహార విలువలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే సత్యవేడు, వరదయ్యపాలెం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాల్లోని 179 అంగన్వాడి కేంద్రాల్లో గత ఎనిమిది నెలలుగా న్యూట్రిషన్పై అవగాహన కార్యక్రమం కొనసాగుతున్నట్టు ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి సరైన పౌష్టిక ఆహారం అందించాలన్నారు. ఈ నేపథ్యంలో శిశు మరణాలను తగ్గించడం కోసం గర్భవతులకు క్రమం తప్పకుండా ఆహారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా గర్భవతుల్లో రక్తహీనత లేకుండా చూడాలన్నారు. ఈ క్రమంలోనే టాటా ట్రస్ట్ కూడా న్యూట్రిషన్ పంపిణీ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. పిల్లల వయసును బట్టి వారి శారీర ఎదుగుదల ఉందో లేదో చూడాల్సిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందన్నారు. అంగన్వాడి పిల్లలలో, గర్భవతుల్లో పౌష్టికాహారం లోపం తలెత్తకుండా చూడాలన్నారు. ఈ విషయంలో టాటా చారిటబుల్ ట్రస్ట్ సహకారం అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనధికారిక నిర్మాణాలను కూల్చివేస్తాం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక పరిధిలో అనధికారికంగా నిర్మించే నిర్మాణాలు, పొందిన అనుమతులకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలను, అంతస్తులను కూల్చివేస్తామని నగరపాలక అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర తెలిపారు. నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు... నిబంధనలుకు విరుద్ధంగా.. అనధికారికంగా, అప్రూవల్ పొందిన ప్లాన్ కు భిన్నంగా నిర్మించే అదనపు ఫ్లోర్లు, షెడ్లు, ఇతర నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేశారు. నగరపాలక పరిధిలో మురకంబట్టు, సంతపేట, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో గుర్తించిన పలు అనధికారిక నిర్మాణాలను, ఫ్లోర్లను, షెడ్డులను గురువారం తొలగించినట్లు చెప్పారు. నగర ప్రజలు ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు.





## గురుకులంలో విద్యార్థులకు జన్మదిన వేడుకలు

**గూడూరు, మేజర్ న్యూస్:** కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మినీ గురుకులంలో విద్యార్థులకు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం గురుకులంలో 13 మంది విద్యార్థినుల చేత భారీ కేక్‌ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ప్రిన్సిపల్‌గా ప్రమోషన్ పొంది బదిలీపై వెళుతున్న వై మేరీ ప్రియతకు అభినందనలు తెలుపుతూ సన్మానించారు. మినీ గురుకులం నూతన హెచ్ఎం, వార్డెన్‌గా బాధ్యతలు చేపట్టిన కెవి రజినికుమారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ ఉపాధ్యాయునులు, విద్యార్థునులు పాల్గొన్నారు.

## దొంగ అరెస్ట్, లారీ స్వాధీనం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి టూ టౌన్ పరిధి తొట్టంబేడు మండలం బసవయ్యపాలెం వద్ద కసాగార్డెన్ చర్చ్ పక్కన పార్కింగ్ చేసిన లారీ నంబర్ ఎపి03టిఇ 9833 ను, ఆ లారీ లో క్లీనర్‌గా పనిచేస్తున్న జయచంద్ర అనే వ్యక్తి, డ్రైవర్ ఇంటికి వెళ్లిన సమయంలో, కేబిన్‌లో ఉంచిన తాళాలు దొంగతనం చేసి లారీని అపహరించాడు. ఈ ఘటనపై లారీ యజమాని మధుసూదన్ నాయుడు ఇచ్చిన పిర్యాదు మేరకు, శ్రీకాళహస్తి 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నం. 188/2025 %బ/ం 303(2) దీచీూ% కింద నాగార్జున రెడ్డి కేసు నమోదు చేశారు.తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు, శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి పర్యవేక్షణలో శ్రీకాళహస్తి 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ డి. నాగార్జున రెడ్డి తన సిబ్బందితో కలిసి దర్యాప్తు చేశారు. గురువారం కన్నలి ఎస్టి కాలనీ, తిరుపతి%-%నాయుడుపేట బైపాస్ రోడ్డుపై నిందితుడు జయచంద్ర ను అరెస్ట్ చేసి, కేసులో చోరీ చేసిన లారీని స్వాధీనం చేసుకున్నారు.



## మా పూర్వీకుల ఆస్తిని కాపాడండి..




**-డాక్టర్ ఆకుల వనజ అభ్యర్థన**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** కడప జిల్లా,రైల్వే కోడూరులో మా పూర్వీకులకు సంబంధించిన కోట్లాది రూపాయల విలువైన ఆస్తిని వైసిపి భూమాఫియా నాయకులు,పోలీసుల సహకారంతో కాజేసేందుకు కుట్ర పన్ను తున్నారని వారి నుంచి మా పూర్వీకుల ఆస్తిని కాపాడాలని,తనకు వారి నుంచి ప్రాణ రక్షణ కల్పించాలని సీనియర్ న్యాయవాది,సైకాలజిస్ట్, జనసేన రాయలసీమ కోఆర్డినేటర్ డాక్టర్ ఆకుల వనజ రాష్ట్ర ప్రభుత్వాన్ని,జిల్లా అధికారులను అభ్యర్థించారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు.కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి వైసీపీ నాయకులతో కుమ్మక్కై ఒక మహిళ అని కూడా చూడకుండా నాకు తీవ్ర అన్యాయం చేసేందుకు పావులు కదుపు తున్నారని,నాకు ఎటువంటి ప్రాణహాని జరిగినా పూర్తి బాధ్యత విరిదేనని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. పట్టం చంద్రశేఖర్ అనే ఒక వడ్డీ వ్యాపారి తొమ్మిది లక్షలు అప్పు ఇచ్చి 30 కోట్ల ఆస్తిని కాజేయాలని కుట్ర పన్నాడని అన్నారు.ఈ విషయంలో కుటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బిజెపి నాయకులు తనకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి న్యాయం చేయాలని ఆమె విన్నవించుకున్నారు.అధికారులు విచారించి తమ ఆస్తిని తమకు అందేలా న్యాయం చేయాలని ఆమె కోరారు.

## రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభను జయప్రదం చేయండి..

**-మండ్యం సుధాకర్ పిలుపు**

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అమరావతి లోని మందడం గ్రామం,జేఏసీ కార్యాలయం నందు ఫోరం ఫర్ ఆర్టీఐ ఆధ్వర్యంలో జరిగే భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభను జయప్రదం చేయాలని ఫోరం ఫార్ ఆర్టిఐ రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మండ్యం సుధాకర్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సమాచార కమిషనర్లు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్,జిల్లా ప్రధాన అధికారులు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు.కార్యక్రమంలో భాగంగా అమరావతి రాజధాని కమిటీ



అధ్యక్షురాలు కొమ్మినేని వరలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సర్దార్ భాష లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు రాజ్యాంగ ప్రమాణస్వీకారం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి ఫోరం ఫర్ ఆర్టిఐ, హ్యూమన్ రైట్స్ కార్యకర్తలకు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ సర్దార్ భాష అందించనున్నట్లు సుధాకర్ తెలిపారు.